
» సంపుటి 1, సంచిక 10

నవంబర్ 16-30, 2020

ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్



జీవితాల్లో పరివర్తన తీసుకురావడానికి నవకల్పనలు కీలకం. అటల్ ఇన్నోవేషన్ మిషన్ సహాయంతో ప్రభుత్వం ఇప్పుడు పాఠశాల విద్యార్థుల నుంచి వయోజనుల వరకు పౌరులందరినీ ఈ పరివర్తనలో భాగస్వాములను చేస్తోంది..

# నవ భారతంలో నూతన ఆవిష్కరణల జోరు



# స్థానికత కోసం నినాదం నడుమ ఖాదీ విశ్వవ్యాప్తం

**కుటుంబాలకు దూరంగా ఉంటూ, సరిహద్దులను కాపాడుతున్న మన సైనికులకు సంఘీభావం ప్రకటిస్తూ, దీపావళి రోజున ఒక దీపాన్ని వెలిగించాలని ప్రధాని దేశ ప్రజలను కోరారు. కోవిడ్ పై జరుపుతున్న పోరాటంలో అలసత్వం కూడదని ప్రధాని హెచ్చరించారు.**

**స్థానికత కోసం నినాదం:** మీరు షాపింగ్ కు వెళ్లినప్పుడు "స్థానికత కోసం నినాదం" వినిపించాలన్న మన సంకల్పం గుర్తు చేసుకోండి. స్థానిక ఉత్పత్తులకు మనం అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.

**భారత క్రీడలు:** మల్లఖంభ్ ఇటీవల పలు దేశాల్లో ప్రాచుర్యం పొందుతోంది. అమెరికాలో పలు ప్రాంతాల్లో మల్లఖంభ్ శిక్షణ శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు. జర్మనీ, పోలండ్, మలేషియా సహా 20 ఇతర దేశాల్లో కూడా మల్లఖంభ్ బహుళ ప్రాచుర్యం పొందుతోంది. ఇటీవల నిర్వహించిన వరల్డ్ చాంపియన్ షిప్ లో పలు దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

**సాహస సైనికులు:** మన సరిహద్దుల్లో నిరంతర నిఘా కోసం నియమించిన సాహస సైనికుల గురించి కూడా మనం ఆలోచించాలి. వారి గౌరవార్థం మనందరం ఒక దీపాన్ని వెలిగించాలి.

**ఆక్సాకా ఖాదీ:** ఖాదీ పర్యావరణ మిత్రమైన వస్త్రంగా గుర్తింపు పొందింది. ఒక ఫ్యాషన్ ప్రకటనగా కూడా వెలుగులోకి వచ్చింది. ఖాదీ ప్రాచుర్యం నానాటికీ పెరుగుతూ ఉండడమే కాదు, ప్రపంచంలోని పలు దేశాల్లో ఆ వస్త్రం ఉత్పత్తి చేస్తున్నారు. మెక్సికోలోని ఆక్సాకా ప్రాంతంలో పలు గ్రామాల ప్రజలు ఖాదీ ఉత్పత్తి చేస్తున్నారు. మార్క్ బ్రౌన్ ఆ ప్రాంతంలోని ప్రజలకు ఖాదీని పరిచయం చేసి శిక్షణ కూడా ఇచ్చారు. ఈ రోజు ఆక్సాకా ఖాదీ ఒక బ్రాండ్ గా మారింది.

**తీర్థయాత్రల సాంప్రదాయం:** తీర్థయాత్రలు భారతదేశాన్ని పూలమాలలో దారం వలె కలిపి ఉంచుతాయి. తరచుగా మన దేశ ప్రజలు స్నానం చేసే సమయంలో అపారమైన విశ్వాసంతో

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధు కావేరీ జలే అస్మిన్ సన్నిధం కురు.

అనే ఐక్యతా మంత్రాన్ని పఠిస్తూ ఉంటారు.

అదే విధంగా "నాందేడ్ సాహిబ్", "పాట్నా సాహిబ్" గురుద్వారాల వంటి సిక్కు యాత్రా స్థలాల్లో కూడా ఆ మంత్రం ప్రతిధ్వనిస్తుంది. సిక్కు గురువులు కూడా తమ జీవితాలు, ఆదర్శవంతమైన చర్యల ద్వారా ఐక్యతా స్ఫూర్తిని ప్రజ్వరిల్లేలా చేస్తూ ఉంటారు.

**వాల్మీకి జయంతి:** మహర్షి వాల్మీకికి ముకుళిత హస్తాలతో అంజలి ఘటిస్తూ ఆ ప్రత్యేక సందర్భంలో దేశ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. కోట్లాది మంది పేదలు, దళితులకు ఆయన ఆశాదీపికగా నిలుస్తూ వారిలో ఆశ, విశ్వాసం పాదుగొల్పారు.

**సర్దార్ పటేల్ స్మరణం:** మనం ఎన్నో సందర్భాల్లో సర్దార్ పటేల్ వ్యక్తిత్వం గురించి చర్చించుకున్నాం. కాని ఆయనలో అసాధారణమైన హాస్యచతురత ఉన్నదన్న విషయం మీకు తెలుసునా? సర్దార్ పటేల్ హాస్యోక్తులతో తాను నవ్వుల్లో మునిగిపోయానని, తన పొట్ట చెక్కలయ్యేలా ఉందని బాపూ ఒక సారి చెప్పారు. ఇది ఏదో ఒకసారి జరిగింది కాదు, రోజులో పలుమార్లు జరిగింది. దేశాన్ని ఐక్యంగా నిలిపేందుకు ఆయన చేసిన ప్రయత్నాలతో మనం ఆయనకు కృతజ్ఞులుగా ఉంటాం.

**పెన్సిల్ గ్రామం:** దేశంలోని బాలలందరూ తమ హోమ్ వర్క్ చేసుకుంటున్న లేదా నోట్స్ తయారు చేసుకుంటున్నారంటే దాని వెనుక పుల్వామా ప్రజల కఠోర కృషి ఉంది. పెన్సిల్ మనం పట్టుకునే కలప కేసింగ్ కు దేశీయ డిమాండులో 90 శాతం కశ్మీర్ లోయ అందిస్తోంది. అందులో కూడా అధిక శాతం పుల్వామా అందిస్తోంది. పుల్వామాలోని ఔఖూ పెన్సిల్ విలేజ్ గా ప్రాచుర్యం పొందింది.

**వ్యవసాయం:** వ్యవసాయ రంగంలో ఉన్న కొత్త అవకాశాలు ఆ రంగం దిశగా యువతను ఆకర్షిస్తున్నాయి. టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లు ఝార్ఖండ్, మధ్యప్రదేశ్ లలో వ్యవసాయోత్పత్తులను ఇంటి ముంగిటకే అందించడానికి దోహదపడుతున్నాయి. ఈ దిశగా మరో అడుగు ముందుకు వేస్తూ మహారాష్ట్రకు చెందిన ఒక కంపెనీ రైతులను ఆకట్టుకునేందుకు బోనస్ కూడా ఇస్తోంది.

మన్ కీ బాత్ కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
https://www.youtube.com/watch?time_continue=3&v=CECeMxOxt-Q&feature=emb_logo

**సంపాదకుడు**

కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**

వినోద్ కుమార్

**కన్సల్టింగ్ ఎడిటర్**

సంతోష్ కుమార్

**అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్**

శరత్ కుమార్ శర్మ

**డిజైనర్**

రవీంద్ర కుమార్ శర్మ

**ముద్రణ, ప్రచురణ**

సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి

తరఫున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్**ను**

Printed at
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

**ప్రచురించిన వారు** బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ :

DELTEL/2020/78829

response-nis@pib.gov.in



న్యూ ఇండియా

# సమాచార్

సంపుటి 1, సంచిక 10 నవంబర్ 16-30, 2020


## లోపలి పేజీల్లో


| | | |
|---|---|---|
| » 1 | **సంపాదకీయం** | » పేజీ 02 |
| » 2 | **మెయిల్ బాక్స్** | » పేజీ 03 |
| » 3 | **సంక్షిప్త వార్తలు** | » పేజీ 04-05 |
| » 4 | **ప్రత్యేక నివేదిక :** రాజ్యాంగ దినోత్సవం | » పేజీ 06-12 |
| » 5 | **కరోనాపై పోరాటం** | » పేజీ 13 |
| » 6 | **వాయు కాలుష్యం :** ప్రతి ఏటా ఎదురయ్యే సమస్య | » పేజీ 14-16 |
| » 7 | **ప్రధాన కార్యక్రమం :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన | » పేజీ 17-19 |
| » 8 | **కవర్ పేజీ కథనం :** అటల్ ఇన్నోవేషన్ మిషన్ | » పేజీ 20-25 |
| » 09 | **సైన్స్ :** యువ మేధస్సు చైతన్యవంతం | » పేజీ 26-28 |
| » 10 | **వ్యక్తిత్వం :** సి.వి. రామన్ | » పేజీ 29 |
| » 11 | **గుజరాత్ లో ప్రధాన మంత్రి:** జాతీయ ఐక్యతా దినోత్సవం | » పేజీ 30-31 |
| » 12 | **హరిత ఇంధనం :** అంతర్జాతీయ సోలార్ అలయన్స్ | » పేజీ 32-33 |
| » 13 | **కేబినెట్ నిర్ణయాలు** | » పేజీ 34-35 |
| » 14 | **సానుకూల దృక్పథం :** మారుతున్న భారత్ | » పేజీ 36 |

# సంపాదకీయం

సాదర నమస్కారం,

నవ కల్పనలే అభివృద్ధికి మూల స్తంభం. 2014 సంవత్సరంలో ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి మన విద్యావ్యవస్థకు నవకల్పనలను మూలాధారం చేయడం, వాటి పట్ల అవగాహన పెంచడం, ఆలోచనా ధోరణిలో మార్పు తీసుకురావడంలో జరిగిన పురోగతిని ప్రజల ముందుంచడానికి 'న్యూ ఇండియా సమాచార్' తాజా సంచికలో ప్రయత్నం జరిగింది. భారత అభివృద్ధి ప్రస్థానానికి సంబంధించిన కథనాలతో పాటుగా నవంబర్ 26వ తేదీన భారతదేశం ఆరో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్న నేపథ్యంలో భారత రాజ్యాంగం రూపకల్పన వెనుక ఉన్న గాథను వివరిస్తుంది.

పది లక్షల మంది బాలలను నవ ఇన్నోవేటర్లుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఈ సంచికలో కవర్ పేజీ కథనం. అటల్ ఇన్నోవేషన్ మిషన్ నిర్వహణలో దేశంలోని భిన్న ప్రాంతాల్లో అటల్ టింకరింగ్ లేబరేటరీలు ఏర్పాటవుతున్నాయి.

రాజ్యాంగ దినోత్సవం నాడు ప్రధాన మంత్రి రాజ్యాంగానికి గౌరవ వందనం చేసిన ఘట్టంతో కూడిన చిత్ర కథనం కూడా ఉంది.

సైన్స్ సేతు కథనంలో నవకల్పనలు దేశాభివృద్ధి పథానికి ఏ విధంగా సహాయకారిగా ఉన్నాయి, వ్యవసాయ రంగం ఏ విధంగా అతి పెద్ద లబ్ధిదారయిందని వివరించడం జరిగింది.

శీతాకాలం ప్రారంభం కావడంతో పాటు ఢిల్లీ – రాజధాని ప్రాంతం, చుట్టుపక్కల ప్రదేశాల్లో ఖరీఫ్ పంట వ్యర్థాలు (పరాలి) దగ్ధం చేయడంతో మొదలైన కాలుష్య సమస్యను నివారించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. అంతర్జాతీయ సోలార్ అలయన్స్ పై ఇచ్చిన కథనం ప్రభుత్వ స్వచ్ఛ ఇంధన కట్టుబాటును, ఈ ప్రయత్నంలో భాగంగా అంతర్జాతీయ సమాజాన్ని ప్రభుత్వం సంఘటితం చేసిన వైనాన్ని వివరిస్తుంది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పై ఇచ్చిన కథనం అందరికీ ఇల్లు అందించడం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీని సవివరంగా ఆవిష్కరిస్తుంది. అలాగే జమ్ము-కశ్మీర్, వ్యవసాయ రంగంపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు సత్పరిపాలన పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు దర్పణం పడతాయి. భారతదేశం గురించిన సానుకూల కథనాలతో కూడిన అంశాలు ప్రతీ సంచికలోనూ సర్వసాధారణంగా ఉంటాయి. భారతరత్న శీర్షిక కింద ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ జీవిత చిత్రణ ఇవ్వడం జరిగింది.

ఇ-మెయిల్ ద్వారా మీ అందరి నుంచి అందుతున్న ప్రోత్సాహకరమైన స్పందనల పట్ల హర్షం ప్రకటిస్తూ మీలో కొందరు ఇచ్చిన స్పందనల ప్రచురణను కూడా ఈ సంచికలో కొత్త ఫీచర్ గా ప్రారంభించాం. మీ అందరి అభిప్రాయాలు, సలహాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.

మీ అభిప్రాయాలు మాకు తెలియజేయండి. :


చిరునామా : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,

రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

e-mail : response-nis@pib.gov.in


మీ అందరి ఆశీస్సులతో

(కె.ఎస్. ధత్వాలియా)



# మెయిల్ బాక్స్

విభిన్న అంశాలపై సమగ్ర కథనాలు ప్రచురిస్తున్నందుకు న్యూ ఇండియా సమాచార్ కు నా ధన్యవాదాలు. ఒక క్లిక్ తో పేజీలు ముందుకు నడుస్తూ ఉండే శైలితో ఈ పత్రిక చదవడం చాలా ఆనందదాయకంగా ఉంది. కంటెంట్ పేజీలో సంబంధిత పేజీకి నేరుగా వెళ్లడానికి హైపర్ లింక్ ను కూడా ఇవ్వాలన్నది నా సలహా.

ఇ-మెయిల్ లో భాష ఎంపిక విషయంలో నాకు ఇప్పటికీ స్పష్టత లేదు. మరింత మెరుగుపరచండి.

Bal Trivedi-Houston, TX USA-
baltrivedi@gmail.com

న్యూ ఇండియా సమాచార్ అందుకోవడం, భారతదేశంలో జరుగుతున్న కీలక సంఘటనలకు సంబంధించిన వార్తలు తెలుసుకోవడం ఆనందంగా ఉంది. నేను ఎప్పుడూ ఈ పత్రికను జపాన్ లోని మా డిస్కవర్ ఇండియా క్లబ్ (డిఐసి) సభ్యులకు పంపుతూ ఉంటాను. భారత్, జపాన్ ప్రజల మధ్య సంబంధాలను, సాంస్కృతిక బంధాన్ని పటిష్ఠం చేయడం కోసం ఏడు సంవత్సరాల క్రితం ఏర్పాటైన క్లబ్ ఇది. ఇప్పటికే పంపకుండా ఉన్నట్టయితే జపాన్ ఇండియా అసోసియేషన్ కు కూడా ఈ పత్రిక పంపాలని నేను సిఫారసు చేస్తున్నాను. వారి వెబ్ సైట్ : https://www.japan-india.com/english

**rabindermalik@hotmail.com**

ఇది వాస్తవంగా చాలా మంచి ప్రచురణ. న్యూ ఇండియా సమాచార్ లోని వ్యాసాలన్నీ చాలా ఆసక్తికరంగాను, మాకు సమాచారం అందించేవిగాను ఉన్నాయి. ధన్యవాదాలు.

savitapal97@gmail.com

నేను న్యూ ఇండియా సమాచార్ పత్రిక 1-15 నవంబర్ 2020 సంచిక చదివాను. అతి తక్కువ ప్రదేశంలో సమగ్ర కథనాలు అందించిన చక్కని ప్రచురణ ఇది. అన్ని రంగాలను కవర్ చేస్తున్న మంచి పుస్తకం. ఇదే స్ఫూర్తిని కొనసాగించండి. దేశభక్తిపూరితమైన ఈ పత్రికకు శుభాభినందనలు అందిస్తున్నాను.

ritabrata446@gmail.com

నేను తెలంగాణకు చెందిన ఎస్.రామకృష్ణ. గత సంచిక నుంచి న్యూ ఇండియా సమాచార్ చదవడం నేను ప్రారంభించాను. ఇంతమంచిపనిచేస్తున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఈ పక్షపత్రికను ఇంత ఆకర్షణీయంగా తేవడంలో మీ కృషి అద్భుతం. దీన్ని ప్రాంతీయ భాషల్లో కూడా ప్రచురిస్తున్నందుకు ధన్యవాదాలు. రాబోయే పండుగల సీజన్ ను పురస్కరించుకుని మీ అందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

siddamramakrishna@gmail.com

## సంక్లిష్టమైన భౌగోళిక ప్రదేశాల్లో రోడ్డు అనుసంధానతకు ఉత్తేజం

సైనికంగాను, వ్యూహాత్మకంగాను ప్రాధాన్యం గల పశ్చిమ, ఉత్తర, ఈశాన్య ప్రాంతాల్లో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరిచే 44 శాశ్వత భారీ వంతెనలను 2020 అక్టోబర్ 12వ తేదీన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. 30 నుంచి 484 మీటర్ల నిడివి గల ఈ వంతెనలన్నీ పౌరులకు రవాణా మరింత సులభం చేయడంతో పాటు వారు ఆకాంక్షలు తీర్చుకునేందుకు సహాయకారిగా ఉంటాయి. సరిహద్దు రోడ్ల సంస్థ (బిఆర్ఒ) నిర్మించిన ఈ వంతెనలు పలు రాష్ట్రాలతో పాటు, పది బ్రిడ్జిలు జమ్ము-కశ్మీర్ లో అత్యంత సంక్లిష్టమైన భౌగోళిక ప్రదేశాల్లో విస్తరించి ఉన్నాయి.









అరుణాచల ప్రదేశ్ లోని తవాంగ్ మార్గంలో నెచిపు సొరంగ మార్గానికి కూడా రక్షణ మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే శ్రీనగర్ లోయ నుంచి లేహ్ కు డ్రాస్, కార్గిల్ మీదుగా అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ కనెక్టివిటీ కల్పించే జోజిల్లా సొరంగ మార్గం నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. సైట్ లో సాంప్రదాయికమైన బ్లాస్టింగ్ పనులు 2020 అక్టోబర్ 15వ తేదీన ప్రారంభమయ్యాయి. 14-15 కిలో మీటర్ల నిడివి ఉండే ఈ సొరంగ మార్గం వల్ల జోజిల్లా కనుమ దాటేందుకు ప్రయాణ సమయం ప్రస్తుత మూడున్నర గంటల నుంచి 15 నిముషాలకు తగ్గుతుంది.

## నీటి నాణ్యత పరీక్షలకు ఆధునిక పరిష్కారం : లాబ్ ఆన్ వీల్స్

ప్రజారోగ్యానికి స్వచ్ఛమైన నీటి సరఫరా కీలకం. ప్రజలకు అత్యంత అవసరం అయిన నీటిని క్రమం తప్పకుండా పరీక్షించడం తప్పనిసరి. నీటి నాణ్యతపై నిరంతర నిఘా, పర్యవేక్షణ జల్ జీవన్ మిషన్ లో సహజసిద్ధం, అంతర్భాగం. ఈ లక్ష్యం నెరవేర్చేందుకు హర్యానా ప్రభుత్వం అనలైజర్లు, సెన్సర్లు, భూమిని తవ్వే పనిముట్లు, నీటి పరీక్షకు అవసరం అయ్యే ప్రధాన పరికరాలు అమర్చిన అత్యంత అధునాతమైన మొబైల్ వాటర్ టెస్టింగ్ ల్యాబ్ ను ప్రారంభించింది. మొత్తంగా కలిసిపోయిన ఘనవ్యర్థాలు (టిడిఎస్), ఫ్లోరైడ్, నైట్రేట్లు, ఐరన్, ఆల్కలిన్ వంటివి హర్యానాలో నీటి నాణ్యతకు ప్రధాన అవరోధాలు.



ఈ ల్యాబ్ ఎక్కడ ఉన్నది తెలుసుకునేందుకు దీనికి జిపిఎస్ వ్యవస్థను అమర్చారు. పూర్తిగా ఆటోమేటెడ్, సెన్సర్ ఆధారిత అనలైజర్ ఇందులో ఉంది. ఈ అనలైజర్ కేంద్రీయ కమాండ్ సాఫ్ట్ వేర్ తో అనుసంధానం అయి ఉంటుంది. నీటి విశ్లేషణ ఫలితాలు మొబైల్ వ్యాన్ లోని ఎల్ఇడి ప్యానెల్ లో అప్పటికప్పుడే కనిపిస్తాయి.

## వీధి వ్యాపారులను ఆన్ లైన్ లోకి తెస్తున్న ప్రభుత్వం-స్విగ్గీ



ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ నిధి (పిఎం స్వానిధి) పథకంలో భాగంగా కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంఒహెచ్ యుఎ) దేశంలోని ఆన్ లైన్ ఫుడ్ ఆర్డర్, డెలివరీ సంస్థ స్విగ్గీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని వల్ల వీధి వ్యాపారులు ఇ-కామర్స్ వేదిక పైకి వస్తారు. వేలాది మంది వినియోగదారులతో వారికి ఆన్ లైన్ అనుసంధానత ఏర్పడుతుంది. ఫలితంగా వారు వ్యాపారం పెంచుకోగలుగుతారు. ప్రస్తుత కోవిడ్-19 మహమ్మారి కాలంలో దాన్ని అదుపు చేయడంలో సామాజిక దూరం కీలకం అయిన నేపథ్యంలో ఈ చొరవ 50 మంది వీధి వ్యాపారులకు లాభం చేకూరుస్తుంది. ప్రారంభంలో అహ్మదాబాద్, చెన్నై, ఢిల్లీ, ఇండోర్, వారణాసిలకు చెందిన 250 మంది వెండర్లను ఎంఒహెచ్ యుఎ) ఇందులో భాగస్వాములుగా చేర్చుకుంటుంది. వీధి వ్యాపారులు పాన్, ఎఫ్ఎస్ఎస్ఎఐ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించడంతో పాటు ఆన్ లైన్ యాప్ వినియోగం, మెనూ డిజిటైజ్ చేయడం, ధరలు ప్రచురించడం, పరిశుభ్రత, ఆహారం ప్యాకేజింగ్ వంటి అంశాల్లో శిక్షణ కూడా ఇస్తారు.

### తోలు పనివారి కోసం యాప్ ప్రారంభం

తోలు పరిశ్రమకు చెందిన నైపుణ్యాల కల్పన మండలి (లెదర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ లేదా ఎల్.ఎస్.ఎస్.సి) తాను అందించే సేవలన్నింటికీ ఒకే చోట సమగ్ర నాణ్యత హామీ ఇచ్చేందుకు భారత లెదర్ ఉద్యోగుల స్కిల్ సర్టిఫికేషన్ అసెస్ మెంట్ (స్కిల్) ఆండ్రాయిడ్ యాప్ ను ప్రారంభించింది. లెదర్ పని వారికి నైపుణ్యాలు, అభ్యాసం, మదింపు, ఉపాధి అవసరాలన్నీ ఒకే వేదికపై తీర్చడం కోసం ఈ కార్యక్రమం సహాయకారి అవుతుంది.

## జికెఆర్ఎ : సంపాదనకు భరోసా, గ్రామీణాభివృద్ధి




కోవిడ్-19 మహమ్మారి కారణంగా గ్రామాలకు తిరిగి వచ్చిన వలస కార్మికులు, దాని ప్రభావానికి లోనైన గ్రామీణ పౌరులకు ఉపాధి అవకాశాల కల్పన కోసం గరీబ్ కల్యాణ్ రోజ్ గార్ అభియాన్ ను (జికెఆర్ఎ) 6 రాష్ట్రాల్లోని 116 జిల్లాల్లో ప్రారంభించారు. అక్టోబర్ 15 నాటికి ఈ ప్రాజెక్టు కింద 33 కోట్ల పని దినాలు కల్పించేందుకు రూ. 33,000 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 1.4 లక్షల నీటి సంరక్షణ వసతులు; 4,31,640 గ్రామీణ గృహాలు; 38,287 పశువుల కొట్టాలు; 26,459 వ్యవసాయ చెరువులు; 17,935 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ల నిర్మాణం చేపట్టారు. జిల్లా ఖనిజ నిధి ద్వారా 7816 పనులు చేపట్టగా 2123 గ్రామ పంచాయతీలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించారు. ఇవి కాకుండా 22,592 ఘన వ్యర్థాల నిర్వహణ, ద్రవ వ్యర్థాల శుద్ధి పనులు చేపట్టారు. కృషి విజ్ఞాన్ కేంద్రాల ద్వారా 65,374 మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చారు.

## ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు రద్దు

2016 సంవత్సరంలో గ్రూప్-బి (నాన్ గెజిటెడ్), గ్రూప్-సి పోస్టులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్వ్యూల రద్దుకు కొనసాగింపుగా 23 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూ విధానం రద్దు చేశారు. 2015 ఆగస్టు 15వ తేదీన ఎర్రకోట బురుజుల నుంచి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇస్తూ ఉద్యోగాలకు ఇంటర్వ్యూ విధానం రద్దు చేసి పూర్తిగా రాత పరీక్ష ఆధారంగా ఉద్యోగార్థులను ఎంపిక చేయాలని సూచించారు. ఆయన ప్రకటనను పురస్కరించుకుని వెనువెంటనే కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ సత్వర చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు రద్దు చేసింది. ■

# రాజ్యాంగం: భారతదేశ పవిత్ర గ్రంథం

**1949 నవంబర్ 26వ తేదీన భారతదేశ ప్రజలమైన మనము, మన రాజ్యాంగాన్ని ఆమోదించాము. భారత జాతికి అత్యంత కీలకం అయిన రోజు ఇది. రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ప్రతీ ఏడాది నవంబర్ 26వ తేదీని "రాజ్యాంగ దినోత్సవం"గా పాటించాలని 2015లో ప్రభుత్వం నిర్ణయించింది.**




సైద్ధాంతికంగా రాజ్యాంగం దేశ ప్రభుత్వానికి మార్గదర్శకం అయిన మౌలిక సూత్రాలను తెలియచేసే పత్రం. రాజ్యాంగం ప్రజలకు హక్కులు, ఆత్మగౌరవం ప్రసాదిస్తూనే జాతి ఐక్యతను కూడా కాపాడుతుంది. ప్రతీ దేశానికి రాజ్యాంగం ఆత్మ వంటిది. భారతదేశానికి అది అంతకన్నా ఎక్కువ. స్వాతంత్ర్యోద్యమ కాలంలో మన స్వాతంత్ర్య సమర యోధులకు మార్గదర్శకం అయిన నైతిక విలువలకు రాజ్యాంగం దర్పణం పడుతుంది. రాజ్యాంగ నిర్మాతల స్వచ్ఛమైన జ్ఞానానికి అది ప్రతీకగా నిలుస్తూ ప్రభుత్వం మనస్సాక్షితో వ్యవహరించేలా చూడడంతో పాటు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు నిరంతరం రక్షణ కల్పించే శక్తిగా వ్యవహరిస్తుంది. 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆచరణీయం చేయడం ద్వారా అందులోని కొన్ని అంశాలను తక్షణం అమలుపరిచారు. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చింది.

భారత జాతి ప్రతీ ఏడాది ఆగస్టు 15న (స్వాతంత్ర్య దినోత్సవం), జనవరి 26న (గణతంత్ర దినోత్సవం) వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహిస్తుంది. అయితే నవంబర్ 26 మన ఉమ్మడి జాతీయ చైతన్య ఔన్నత్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

దాని ప్రాధాన్యతకు దీటుగా ఆ రోజును ఒక విశిష్ట దినంగా పాటించాలని ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్ర మోదీ అధికార బాధ్యతలు చేపట్టగానే నిర్ణయించారు. కొత్త తరానికి రాజ్యాంగంపై చైతన్యం కలిగించడంతో పాటు నవభారతానికి తమ వంతు వాటా అందించగల విధంగా వారు రాజ్యాంగ స్ఫూర్తిని మరింత మెరుగ్గా అర్థం చేసుకునేలా చేయడమే ఈ సంకల్ప లక్ష్యం.

భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి అయిన బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళిగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాజ్యంగ రచన కమిటీకి చైర్మన్ హోదాలో భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభివర్ణించారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంగా పాటించడం వల్ల జనవరి 26 ప్రాధాన్యం తగ్గినట్టు కాదని కూడా ఆయన స్పష్టంగా చెప్పారు.




*2015 అక్టోబర్ 11వ తేదీన ముంబయిలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమయంలోనే ప్రతీ ఏడాది నవంబర్ 26 రాజ్యాంగ దినంగా పాటించాలని మోదీ ప్రకటించారు.*

# చక్కని ఎంపిక

ప్రపంచంలోని పలు దేశాల రాజ్యాంగ నిబంధనలను భారత రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ మన రాజ్యాంగం భారతదేశానికే ప్రత్యేకమైన న్యాయసూత్రాలను నిర్దేశించింది. భారతదేశానికి ఉత్తమమైన రాజ్యాంగం అందించడం కోసం రాజ్యాంగ నిర్మాతలు 60కి పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారు. భారత ప్రభుత్వ చట్టం-1935 మౌలిక నిర్మాణాన్ని యథాతథంగా కొనసాగిస్తూనే బ్రిటన్, ఐర్లండ్, అమెరికా, దక్షిణాఫ్రికా, కెనడా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, రష్యా, జర్మనీ, జపాన్ రాజ్యాంగాల్లోని అంశాలను కూడా పొందుపరిచారు. ఫెడరల్ వ్యవస్థ, గవర్నర్ పదవి, న్యాయవ్యవస్థ, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, ఎమర్జెన్సీ నిబంధనలు, పరిపాలనాపరమైన అంశాలను భారత ప్రభుత్వ చట్టం-1935 నుంచి స్వీకరించారు. రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన రిపబ్లిక్ సూత్రాలు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి ఫ్రాన్స్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. రాజ్యాంగ పీఠికలో ఉపయోగించిన భాషాజాలాన్ని ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి, రాజ్యాంగ పీఠిక స్వభావాన్ని అమెరికా నుంచి స్వీకరించారు.

**ఏ రకంగా ఇది విభిన్నం:** భారత రాజ్యాంగంలో దేశంలోని ప్రతీ ఒక్క పౌరుడూ సమానమేననే దేశీయ చట్టాలను పొందుపరిచారు. సమాజంలో అట్టడుగు వర్గాలు, అణచివేత వర్గాలు, వెనుకబడిన వర్గాలు, నిరాదరణకు గురవుతున్న వర్గాలు అనే తేడా లేకుండా ప్రతీ ఒక్క పౌరునికి మౌలిక హక్కులు కల్పించింది, మన రాజ్యాంగం. వారి మౌలిక హక్కులకు రక్షణ కల్పించడంతో పాటు వారి ప్రయోజనాలకు కూడా సంపూర్ణ రక్షణ అందించింది.

**సవరణ విధివిధానాలు:** రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించే విధివిధానాలు నిర్దేశించడం వల్ల రాజ్యాంగం సౌలభ్యత గలదిగా మారింది. మారుతున్న కాలంతో పాటుగా రాజ్యాంగానికి కొన్ని సవరణలు కూడా అవసరమవుతాయని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. అందుకే వారు రాజ్యాంగం పాలకుల అభీష్టానికి పట్టం కట్టేది కాకుండా చూడడానికి ఎప్పుడెప్పుడు ఎలాంటి సవరణలు చేయవచ్చుననే విషయంలో కొన్ని విధివిధానాలు కూడా రూపొందించారు. ఇప్పటివరకు రాజ్యాంగానికి 104 సవరణలు జరిగాయి. వాటిలో చివరిది 2020 జనవరిలో చేశారు.



## రాజ్యాంగ సభ కమిటీలు

**విభిన్న కీలక అంశాలపై చర్చించేందుకు రాజ్యాంగ సభ 17 వేర్వేరు కమిటీలు నియమించింది. ఆ కమిటీల జాబితా ఇది.**

| కమిటీ పేరు | చైర్మన్ |
|---|---|
| విధి విధానాల నిబంధనల కమిటీ | శ్రీ రాజేంద్ర ప్రసాద్ |
| సారథ్య కమిటీ | శ్రీ రాజేంద్ర ప్రసాద్ |
| ఫైనాన్స్, సిబ్బంది కమిటీ | శ్రీ రాజేంద్ర ప్రసాద్ |
| క్రెడెన్షియల్స్ కమిటీ | శ్రీ అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్ |
| హౌస్ కమిటీ | శ్రీ బి.పట్టాభి సీతారామయ్య |
| ఆర్డర్ ఆఫ్ బిజినెస్ కమిటీ | శ్రీ కె.ఎం.మున్షీ |
| జాతీయ పతాక అడ్ హాక్ కమిటీ | శ్రీ రాజేంద్ర ప్రసాద్ |
| రాజ్యాంగ సభ విధుల కమిటీ | శ్రీ జి.వి.మౌలంకర్ |
| రాష్ట్రాల కమిటీ | శ్రీ జవహర్ లాల్ నెహ్రూ |
| ప్రాథమిక హక్కులు, మైనారిటీలు, గిరిజనులు, వేరుగా ఉన్న ప్రాంతాల సలహా సంఘం | శ్రీ వల్లభ్ భాయ్ పటేల్ |
| మైనారిటీల సబ్ కమిటీ | శ్రీ హెచ్.సి.ముఖర్జీ |
| ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ | శ్రీ జె.బి.కృపలానీ |
| ఈశాన్య సరిహద్దు ప్రాంతాలు, అస్సాంలో చేరని, పాక్షికంగా చేరిన ప్రాంతాల ఉపసంఘం | శ్రీ గోపీనాథ్ బార్డోలోయ్ |
| వేరు ప్రాంతాలు, పాక్షికంగా వేరు ప్రాంతాల (అస్సాం మినహా) ఉపసంఘం | శ్రీ ఎ.వి.ఠక్కర్ |
| కేంద్ర అధికారాల కమిటీ | శ్రీ జవహర్ లాల్ నెహ్రూ |
| కేంద్ర రాజ్యాంగ కమిటీ | శ్రీ జవహర్ లాల్ నెహ్రూ |
| రాజ్యాంగ రచన కమిటీ | శ్రీ బి.ఆర్.అంబేద్కర్ |

భారతదేశం వంటి భిన్నత్వం గల దేశంలో రాజ్యాంగంలోని అంశాలపై ప్రజలకు చైతన్యం కల్పించడం అత్యంత కీలకమని ఆయన అన్నారు.

నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా పాటించడం అనేది కేంద్ర ప్రభుత్వ ఆలోచనా ధోరణికి దర్పణం పడుతుందంటూ కొంత కాలంలో ఆ కాన్సెప్ట్ మరింత ప్రాచుర్యంలోకి వస్తుందని ఆయన అన్నారు. "దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రజలు సరికొత్త ఆశలతో ముందుకు సాగాలని కలలు గన్నారు. అప్పటి కొన్ని ప్రతికూలతలకు భిన్నంగా వారిలోని స్ఫూర్తి సమున్నతంగా ఉంది. అలాంటి వాతావరణంలో అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని అందించడం అంత తేలికైన పని కాదు. 12కి పైగా మతాలు, 100కి పైగా భాషలు, 1700కి పైగా మాండలికాలు కలిగి ఉండి నగరాల్లోను, పట్టణాల్లోనే కాకుండా అడవుల్లో కూడా తమ స్వంత విశ్వాసాలే ఆలంబనగా జీవించే ప్రజలు గల దేశంలో వారందరినీ ఒకే వేదిక పైకి తీసుకువచ్చి, వారి విశ్వాసాలను గౌరవించే చారిత్రక పత్రం తయారుచేయడం అంత తేలిక కాదు" అని ప్రధాన మంత్రి 2017 నవంబర్ 26వ తేదీన వ్యాఖ్యానించారు.

రాజ్యాంగాన్ని ఆమోదించి అమలులోకి తేవడానికి ముందు యుకె పార్లమెంటు ఆమోదించిన భారత ప్రభుత్వ చట్టం-1935 దేశానికి మార్గదర్శిగా నిలిచింది.

### భారత రాజ్యాంగ సభ

కేబినెట్ మిషన్ ప్లాన్ సిఫారసుల మేరకు ప్రొవెన్షియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలు పరోక్ష విధానంలో ఎన్నుకున్న 389 మంది సభ్యులతో 1946 డిసెంబర్ 9వ తేదీన భారత రాజ్యాంగ సభ తొలిసారిగా సమావేశమయింది. 1946 డిసెంబర్ 11వ తేదీన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభ అధ్యక్షుడుగాను, హరేంద్రకుమార్ ముఖర్జీ ఉపాధ్యక్షుడుగాను నియమితులయ్యారు. 1947 జూన్ 3వ తేదీ నాటి మౌంట్



## రాజ్యాంగ సభ సమావేశాలు

**తొలి సమావేశం**
డిసెంబర్ 9-23, 1946
**రెండో సమావేశం**
జనవరి 20-25, 1947
**మూడో సమావేశం**
ఏప్రిల్ 28-మే 2, 1947
**నాలుగో సమావేశం**
జూలై 14-31, 1947
**ఐదో సమావేశం**
ఆగస్టు 14-30, 1947
**ఆరో సమావేశం**
జనవరి 27, 1948
**ఏడో సమావేశం**
నవంబర్ 4, 1948 - జనవరి 8, 1949
**ఎనిమిదో సమావేం**
మే 16-జూన్ 16, 1949
**తొమ్మిదో సమావేశం**
జూలై 30-సెప్టెంబర్ 18, 1949
**పదో సమావేశం**
అక్టోబర్ 6-17, 1949
**పదకొండవ సమావేశం**
నవంబర్ 14-26, 1949

### ప్రపంచ సుదీర్ఘ రాజ్యాంగం

**భారత రాజ్యాంగం ప్రపంచంలోని ఏ సార్వభౌమ దేశంలోనూ లేనంత సుదీర్ఘమైన రాజ్యాంగం. ప్రస్తుతం ఇందులో రాజ్యాంగ పీఠికతో పాటు, 395 అధికరణాలతో కూడిన 22 భాగాలు, 12 షెడ్యూళ్లు, నాలుగు అనుబంధాలు, 104 సవరణలు ఉన్నాయి.**

### రాజ్యాంగ సభలో మహిళలు

**ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో మహిళలు మౌలిక హక్కుల నిరాకరణకు గురవుతున్న నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. శ్రీమతి సరోజినీ నాయుడు, శ్రీమతి రాజ్ కుమారి అమృత్ కౌర్, శ్రీమతి హన్సబెన్ జీవ్ రాజ్ మెహతా, శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీమతి జి. దుర్గాబాయి తో సహా 15 మంది మహిళలు రాజ్యాంగ సభలో ఉన్నారు.**

> "దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కోట్లాది మంది ప్రజలు కొత్త ఆశలతో ముందుకు నడవాలని కలలు గన్నారు. ఆ సమయంలో నెలకొన్న అత్యంత తీవ్రమైన ప్రతికూలతల మధ్యన కూడా వారిలో స్ఫూర్తి సమున్నతంగా ఉంది. అటువంటి సమయంలో అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగం అందించడం అంత తేలిక కాదు".

**2017 నవంబర్ 26వ తేదీన ప్రధాన మంత్రి అభిభాషణం**

బాటెన్ ప్రణాళికకు అనుగుణంగా దేశ విభజన జరిగిన అనంతరం పాకిస్తాన్ కు ప్రత్యేక రాజ్యాంగ సభ ఏర్పాటయింది. అలా కొన్ని రాష్ట్రాల ప్రతినిధులు అసెంబ్లీ సభ్యత్వం కోల్పోయారు.

దాని ఫలితంగా అసెంబ్లీ సభ్యుల సంఖ్య 299కి తగ్గింది. 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఆ రోజుతో అసెంబ్లీ రద్దయిపోయింది. 1952లో కొత్త పార్లమెంటు ఏర్పాటయ్యే వరకు రాజ్యాంగ సభ ప్రొవిన్షియల్ పార్లమెంట్ గా మారింది.

### ప్రపంచంలోనే సుదీర్ఘ రాజ్యాంగం

ప్రస్తుతం పార్లమెంట్ సెంట్రల్ హాలుగా వ్యవహరిస్తున్న భవనంలో న్యూ ఢిల్లీలో 1946 డిసెంబర్ 9వ తేదీన తొలిసారిగా రాజ్యాంగ సభ సమావేశమయింది.

స్వతంత్ర భారతావనికి రాజ్యాంగ రచన అనే చారిత్రక విధిని పూర్తి చేయడానికి రాజ్యాంగ సభకు మూడు సంవత్సరాల కాలం పట్టింది. సూక్ష్మంగా చెప్పాలంటే 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులు. ఈ కాలపరిమితిలో రాజ్యాంగ సభ 11 సెషన్లలో 165 రోజుల పాటు సమావేశం అయింది. 1946 డిసెంబర్ 13వ తేదీన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన రాజ్యాంగ లక్ష్యాల తీర్మానాన్ని 1947 జనవరి 22వ తేదీన ఏకగ్రీవంగా ఆమోదించారు. 1947 ఆగస్టు 14వ తేదీన సాయంత్రం పొద్దుపోయిన తర్వాత రాజ్యాంగ హాలులో అసెంబ్లీ సమావేశమయింది. అదే రోజు అర్థరాత్రి గంట మోగగానే స్వతంత్ర భారత చట్టసభ బాధ్యతలు చేపట్టింది.

1947 ఆగస్టు 29వ తేదీన భారత రాజ్యాంగం ముసాయిదా రూపకల్పనకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ రచన కమిటీని రాజ్యాంగ సభ ఏర్పాటు చేసింది. 1948 జనవరి 4వ తేదీ నాటికి తొలి ముసాయిదా సిద్ధం అయింది. ఆ ముసాయిదా రాజ్యాంగంపై చర్చించిన సందర్భంగా ప్రతిపాదనకు వచ్చిన

# పౌరులు, పాలనా యంత్రాంగం రాజ్యాంగ స్ఫూర్తిని పాటిస్తూ ముందుకు సాగడం అవసరం




*2010 నవంబర్ 26వ తేదీన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాజ్యాంగ ప్రతి ఒకదానిని ఏనుగుపై పెట్టి శోభాయాత్ర నిర్వహించారు. మొత్తం యాత్రలో ఆయన ఏనుగు ముందుండి నడిచారు.*

"రాజ్యాంగంలో ప్రతీ ఒక్క అక్షరాన్ని పొల్లు పోకుండా తుచ తప్పకుండా పాటించడం పౌరుల్లో ప్రతీ ఒక్కరి విధి అని ప్రధాన మంత్రి 2017 నవంబర్ 26వ తేదీన 'మన్ కీ బాత్' లో అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పౌరులు, పాలనా యంత్రాంగం ఒకే రీతిలో ముందుకు సాగాలి. ఏ ఒక్కరికీ ఎలాంటి హాని కలిగించరాదన్న సందేశం మన రాజ్యాంగం అందిస్తోంది. రాజ్యాంగ దినోత్సవం నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ ను గుర్తు చేసుకోవడం సహజం" అని ప్రధానమంత్రి అన్నారు.

"మనందరం ఒకరినొకరు బలోపేతం చేసుకోవాలని కాలం నిర్దేశిస్తోంది. ఏ ఒక్క వ్యవస్థ అయినా ఇతర వ్యవస్థల అవసరాలతో పాటుగా అది ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా అర్థం చేసుకోగలగాలి. ఈ మూడు వ్యవస్థలు (కార్యనిర్వాహకవర్గం, న్యాయవ్యవస్థ, చట్టసభలు) రాజ్యాంగ నిర్దేశకత్వం మేరకు తమ విధులపై దృష్టి సారించగలిగినప్పుడే పౌరులకు కూడా అవి ఏ మాట అయినా నిజాయతీగా చెప్పగలుగుతాయి. నాకెందుకు అనే మనోభావాన్ని వదిలి సమాజం, దేశం తమ విధులను అనుసరించి, సమాజం గురించి ఆలోచించాలి" అని అదే రోజున వేరే కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి అన్నారు.

7635 సవరణల్లో 2473 సవరణలను అసెంబ్లీ ఆమోదించింది.

1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగానికి ఆమోద ముద్ర పడింది. 1950 జనవరి 24వ తేదీన సభ్యులందరూ దానిపై సంతకాలు చేశారు. మొత్తం 284 మంది సభ్యులు రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ సంతకాలు చేశారు.

**చేతిరాత పత్రం:** భారత రాజ్యాంగం తొలి ప్రతిని చేతిరాతతో పూర్తి చేశారు. కాలిగ్రాఫర్ ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా ఇటాలిక్ స్టైల్ లో ఇంగ్లీషు ప్రతిని, వసంత్ కృష్ణ వైద్యం హిందీ ప్రతిని తయారు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని శాంతినికేతన్, కళాభవన్ కు చెందిన నందాలాల్ బోస్, ఆయన బృందం రాజ్యాంగంలోని పట్టికల వంటివి (ఇలస్ట్రేషన్స్) తయారు చేశారు. భారత రాజ్యాంగం ఒరిజినల్ ఆంగ్ల, హిందీ ప్రతులను ప్రత్యేకంగా హీలియంతో తయారు చేసిన పెట్టెల్లో పార్లమెంట్ గ్రంథాలయంలో భద్రపరిచారు. డెహ్రాడూన్ లోని హాథిబర్కలా ప్రాంతంలో ఉన్న సర్వే ఆఫ్ ఇండియా నార్తర్న్ ప్రింటింగ్ గ్రూప్ కార్యాలయంలో లిథోగ్రఫీ ముద్రణ పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేతిరాత ప్రతికి వెయ్యి కాపీలు ముద్రించారు. తొలి ముద్రణ ప్రతిని దృఢమైన బైండింగ్ చేసి నార్తర్న్ ప్రింటింగ్ డివిజన్ కప్ బోర్డులో సురక్షితంగా ఉంచారు.

## జనవరి 26న రాజ్యాంగాన్ని ఎందుకు అమలులోకి తెచ్చారు?

1929 డిసెంబర్ 31వ తేదీన కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని ఆమోదించి ప్రతీ ఏడాది జనవరి 26వ తేదీని స్వాతంత్ర్య దినంగా పాటించాలని పిలుపు ఇచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1950 జనవరి 26వ తేదీ నుంచి రాజ్యాంగం అమలులోకి తేవాలని నిర్ణయించారు.

**భారతదేశం 2019లో రాజ్యాంగం ఆమోదం పొందిన 70వ వార్షికోత్సవ వేడుకలు:** 1949లో భారత రాజ్యాంగం ఆమోదం పొందిన పార్లమెంటు సెంట్రల్ హాలులోనే భారతదేశం 70వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించింది. రాజ్యాంగ దినోత్సవం నాడు ఉదయం 11 గంటలకు సామూహికంగా రాజ్యాంగ పీఠికను చదివారు. ■



> “ భారతీయులమైన మనం ముస్లింలు, క్రైస్తవులు, యూదులు, పార్సీలు భారత దేశవాసులైన అందరూ, తమ జీవన్మరణాలకు ప్రతీకగా ఒక ఉమ్మడి పతాకానికి గుర్తింపునివ్వాలి. ”
>
> -మహాత్మా గాంధీ



## భారత త్రివర్ణ పతాకం:

# మన గుర్తింపు - జాతికి గర్వకారణం

ఒక దేశపు జాతీయ పతాకం దాని గుర్తింపునకు సంబంధించిన ఓ భాగం మాత్రమే కాదు... ఆ దేశపు స్వేచ్ఛా చిహ్నంగానూ పరిగణించబడుతుంది. భారతదేశం విషయానికొస్తే- మన జెండా ప్రజల ఆశాభావం, ఆపేక్ష, బలానికి ఒక చిహ్నం. త్రివర్ణం(మూడు రంగులు గల పతాకం) గాను వ్యవహరించే భారతీయ జెండా సత్యానికి, శాంతికీ ప్రతీకగా నిలుస్తుంది.

మన దేశం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జాతీయ జెండా రూపొందిన క్రమాన్ని పరిశీలించడం ఈ సందర్భంగా మరింత ముఖ్యం. బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ సాగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో ఈ జెండా కూడా ఒక ముఖ్యమైన ఆయుధంగా నిలిచింది.

కాగా, ప్రస్తుత రూపంలోని భారత జాతీయ పతాకానికి 1942 జూలై 22న రాజ్యాంగ సభ ఆమోదం లభించింది. ఆ మేరకు 1947 ఆగస్టు 15 నుంచి 1950 జనవరి 26 మధ్య ఇది భారత సామ్రాజ్య జాతీయ పతాకంగా, ఆ తర్వాత గణతంత్ర భారతదేశపు జాతీయ జెండాగా కొనసాగుతోంది. భారత ప్రజల ఆశలు-ఆకాంక్షలను భారత జాతీయ పతాకం ప్రతిబింబిస్తుంది. జాతి గర్వకారణ చిహ్నాల్లో ఇదీ ఒకటి. ఈ త్రివర్ణ పతాకం సగర్వంగా, ఉజ్వల ప్రకాశంతో రెపరెపలాడటం కోసం గడచిన ఏడు దశాబ్దాలుగా సాయుధ దళాల సభ్యులు సహా ఎందరెందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు.

### భారత పతాకం

- భారతీయ జెండా మూడు రంగులతో క్షితిజ సమాంతరంగా ఉంటుంది. పైభాగంలో కాషాయం, మధ్యలో తెలుపు దిగువన ఆకుపచ్చ వర్ణాలు సమాన నిష్పత్తిలో ఉంటాయి. వీటిలో కాషాయ రంగు శక్తిని-ధైర్యాన్ని సూచిస్తుంది, తెలుపు రంగు శాంతిని-సత్యాన్ని ప్రకటిస్తుంది. ఆకుపచ్చ రంగు భూసారం, వృద్ధి, శుభాలకు చిహ్నంగా నిలుస్తుంది.
- జెండా వెడల్పు- దాని పొడవుకు మూడింట రెండు నిష్పత్తిలో ఉంటుంది.

## చక్రం

● జెండాలోని తెల్లని భాగం మధ్యలో 'ధర్మ చక్రం'గా వ్యవహరించే 24 ఆకులతో కూడిన నావికా-నీలపు చక్రం ఉంటుంది. అశోక స్తంభం సింహ భాగం నుంచి స్వీకరించిన ఈ "శాసన సూచికా చక్రం" దేశ ప్రగతిశీలతను సూచిస్తుంది. దీని వ్యాసం తెల్లని అంచు వెడల్పుకు దాదాపు సమానంగా ఉంటుంది.

## పతాక స్మృతి

● స్వాతంత్ర్యం వచ్చిన దాదాపు 55 ఏళ్ల తర్వాత 2002 జనవరి 26న భారత జాతీయ పతాక స్మృతి సవరించబడింది. దీంతో అంతకుముందు నిర్దేశించినట్లు జాతీయ ప్రాముఖ్య దినాల్లోనే కాకుండా దేశ ప్రజలు నిత్యం జాతీయ పతాకాన్ని తమ ఇళ్లు, కార్యాలయాలు, కర్మాగారాల వద్ద ఎగురవేయడానికి అనుమతి లభించింది. అయితే, త్రివర్ణానికి అనూహ్య అవమానం కలగకుండా చూడటం కోసం పతాక స్మృతి నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ భారతీయులు సగర్వంగా జాతీయ జెండాను ఎక్కడైనా, ఎప్పుడైనా ప్రదర్శించే వీలుంది. భారత జాతీయ పతాక స్మృతి-2002 పాటింపు సౌలభ్యం కోసం మూడు భాగాలుగా విభజించబడింది: ఈ స్మృతిలో ప్రథమ భాగం జాతీయ పతాక సాధారణ వివరణను సూచిస్తుంది; ప్రభుత్వ/ప్రైవేట్ సంస్థలు, విద్యాసంస్థలు వగైరాల సభ్యులు జాతీయ పతాక ప్రదర్శన కోసం అనుసరించాల్సిన విధానాలను ద్వితీయ భాగం పేర్కొంటుంది; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి పరిధిలోని సంస్థలు, ప్రాతినిధ్య విభాగాలు పాటించాల్సిన పద్ధతులను తృతీయ భాగంగా నిర్దేశిస్తుంది.

## త్రివర్ణ పతాక పరిణామం

స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా తొలుత ప్రవేశపెట్టిన భారత పతాకం ఆది నుంచీ అనేక మార్పులకు లోనవుతూ వచ్చింది. ఆ మేరకు భారత జాతీయ పతాకం పరిణామంలో కొన్ని చారిత్రక మైలురాళ్లు:

- **భారతదేశంలో తొట్టతొలిసారిగా జాతీయ పతాకాన్ని 1906 ఆగస్టు 7న** కలకత్తా లోని (నేటి కలకత్తా) పార్సీ బాగన్ స్క్వేర్ (గ్రీన్ పార్క్)వద్ద ఎగురవేశారు. ఈ జెండాలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగులు గల మూడు చారలలో ఉండేది.
- **రెండో పతాకాన్ని 1907లో పారిస్ నగరంలో మేడమ్ కామా, ఆమె నేతృత్వంలోని బహిష్కృత విప్లవకారుల బృందం ఎగురవేసింది.** ఇది కూడా తొలి జెండా తరహాలోనే ఉండగా, బెర్లిన్ లో సామ్యవాద సదస్సు సందర్భంగానూ ప్రదర్శించారు.
- **మూడో జెండా 1917లో** రాజకీయ పోరాటం ఓ నిర్దిష్ట మలుపు తీసుకున్న సందర్భంగా ఎగిరింది. స్వపరిపాలన ఉద్యమంలో భాగంగా అనీబిసెంట్, లోకమాన్య తిలక్ దీన్ని ఎగురవేశారు. ఈ జెండాలో 5 ఎరుపు, 4 ఆకుపచ్చ క్షితిజ సమాంతర చారలు ఒకటి విడిచి మరొకటిగా అమర్చబడ్డాయి. సప్తరుషి మండలంలోని 7 నక్షత్రాల అమరికను వాటిపై అంతర్గతంగా చిత్రించారు. ఎడమవైపు మూల ఎగువ భాగాన (ధ్రువప్రాంతం) బ్రిటిష్ పతాకంతోపాటు మరో మూలన తెల్లటి నెలవంక-నక్షత్రం కూడా ఉన్నాయి.
- **బెజవాడ (నేటి విజయవాడ)లో 1921నాటి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం సందర్భంగా** ఆంధ్ర యువకుడు పింగళి వెంకయ్య ఒక పతాకాన్ని సిద్ధంచేసి గాంధీజీకి చూపారు. ఇది ఎరుపు, ఆకుపచ్చ రంగులతో రూపొందించబడినది. ఈ రెండు రంగులూ రెండు ప్రధాన వర్గాలైన హిందూ-ముస్లింలకు సూచనగా నిలిచాయి. ఈ జెండాను 1931లో ఆమోదించగా, ఇది భారత జాతీయ సైన్యానికి యుద్ధచిహ్నంగానూ పరిగణించబడింది.
- **జాతీయ జెండా చరిత్రలో 1931** ఒక మైలురాయి. త్రివర్ణ పతాకాన్ని మన జాతీయ పతాకంగా స్వీకరిస్తూ ఆ ఏడాదిలోనే తీర్మానం ఆమోదించబడింది. ప్రస్తుత పతాకానికి ముందు రూపమైన ఈ జెండాలో కాషాయ, తెలుపు, ఆకుపచ్చ రంగుల మధ్యలో మహాత్మాగాంధీ చరఖా (స్పిన్నింగ్ వీల్)ను అమర్చారు. ఏదిఏమైనప్పటికీ ఇందులో మతపరమైన ప్రాముఖ్యమేదీ లేదని, ఆ విధంగా దీన్ని అర్థం చేసుకోరాదని స్పష్టం చేశారు.
- **అనంతరం 1947 జూలై 22న** రాజ్యాంగ సభ దీన్ని స్వేచ్ఛా భారత జాతీయ పతాకంగా ఆమోదించింది. అటుపైన స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ రంగులు, వాటి ప్రాముఖ్యం కొనసాగాయి. అయితే, మధ్యభాగంలో చరఖాకు బదులుగా అశోక చక్రవర్తి ధర్మచక్రాన్ని చేర్చారు.

**Source: https://knowindia.gov.in**

# సత్ఫలితాలిచ్చిన వ్యూహం

## కోలుకున్న రోగుల సంఖ్య 75 లక్షలకు పైగా నమోదు


దేశవ్యాప్తంగా ఆస్పత్రులకు చేరిన కేసులలో సమర్థ చికిత్స నిర్వహణపై కేంద్రం/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల కేంద్రీకృత కృషి ఫలితంగా భారత్‌లో కోవిడ్-19 మరణాల సగటు పతనమైంది. ఆ మేరకు ఈ ఏడాది మార్చి నుంచి నేడు అత్యంత కనిష్ఠంగా 1.49 శాతానికి దిగివచ్చింది. ప్రభుత్వ/ప్రైవేట్ ఆస్పత్రులలో సంపూర్ణ ప్రామాణిక సంరక్షణ, సంబంధిత విధివిధానాల ఆధారిత సమర్థ నియంత్రణ వ్యూహం, ముమ్మర పరీక్షలు, ప్రామాణిక వైద్య నిర్వహణ పద్ధతులను అనుసరించడంతో తాజా మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. అక్టోబర్ 26న దేశంలో 500కన్నా తక్కువ (497) మరణాలు మాత్రమే నమోదైనట్లు నవంబర్ 2న ప్రకటన వెలువడటమే ఇందుకు నిదర్శనం.

కోవిడ్-19 నిర్వహణ, ప్రతిస్పందన విధానంలో భాగంగా మహమ్మారి నియంత్రణ పైన మాత్రమేగాక కోవిడ్ బారినపడి తీవ్రముప్పులో గల, విషమ స్థితికి చేరిన రోగులకు నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందించడం ద్వారా మరణాల తగ్గింపు, ప్రాణరక్షణ పైనా కేంద్ర ప్రభుత్వం చురుగ్గా దృష్టి సారించింది.

### కరోనా వైరస్ బారినుంచి బయటపడిన ఉపరాష్ట్రపతి దంపతులు

ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, ఆయన భార్య ఉషా నాయుడు 2020 సెప్టెంబరు 29వ తేదీన కోవిడ్-19 బారినపడ్డారు. ఆ తర్వాత దాదాపు నెలపాటు ఐసొలేషన్ లో చికిత్స పొందిన అనంతరం వారు కరోనా వైరస్ బారినుంచి బయటపడ్డారని అక్టోబరు 26నాటి పరీక్షల్లో స్పష్టమైంది. ■

### ఉపశమనం లభించేదాకా ఉదాసీనత తగదు



**91.68 శాతం**
కోలుకునే వారి సగటు

**1.49 శాతం**
మరణాల సగటు


రెండు అడుగుల దూరం


ఇప్పటిదాకా నిర్వహించిన మొత్తం పరీక్షలు
**11,07,43,103**

ప్రయోగశాలలు- ప్రభుత్వ-1132| ప్రైవేటు - 905

కోలుకున్న రోగుల సంఖ్య- **75,44,798**

| కోవిడ్ సంక్రమింపజేసే అవకాశాలున్న కేసులు | మొత్తం రోగుల సంఖ్య |
|---|---|
| **5,61,908** | **81,06,706** |

మొత్తం రోగుల సంఖ్యతో పోలిస్తే వ్యాధి వ్యాప్తి శాతం, మరణాల సగటులో గణనీయ తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. ఆ మేరకు అక్టోబరు నెలలో కొత్తగా నమోదయ్యే కేసుల సంఖ్య 71.61 శాతం మేర తగ్గింది. అలాగే మరణాల సగటు కూడా 70.57 శాతానికి తగ్గింది (నవంబరు 1నాటి గణాంకాలు; మూలం: కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ).

### ప్రభావశీల చర్యలపై ఆయుష్ మంత్రిత్వశాఖ సమీక్ష

కోవిడ్-19 నిరోధం, నిర్వహణ దిశగా ఇటీవలి నెలల్లో తమ శాఖ తీసుకున్న చర్యలు, వాటి గణనీయ ప్రభావంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కొటేచా అధ్యక్షత వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ సమావేశంలో- రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంత ఆరోగ్యశాఖలతోపాటు, ఆయుష్ పరిధిలోని ఆయా విభాగాల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవిడ్-19 నిర్వహణ కోసం ఇటీవల జారీచేసిన జాతీయ ఆయుర్వేద, యోగా విధివిధానాలను గురించి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల అధికారులకు కొటేచా వివరించారు. అలాగే జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) కింద ఆమోదించబడిన ఆయుష్ ఆరోగ్య సంరక్షణ కేంద్రాల కార్యాచరణ ప్రణాళిక అమలును వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అంతేకాకుండా 'నామ్' కింద ఆయా ప్రభుత్వాల స్థాయిలో వ్యయం పెంపుతోపాటు నిధుల కేటాయింపును కొనసాగించవలసిన ఆవశ్యకతను వివరించారు.

# పరిశుభ్ర వాయులభ్యత కృషిలో...



**వాయు కాలుష్యం మానవులు, జంతువులు, మొక్కలకే కాకుండా కొండలు, నేలలు, భవనాల వంటి నిర్జీవ పదార్థాలకూ హాని చేస్తుందనడంలో సందేహం లేదు. 'తాజ్ సమలంబ చతర్భుజం' పేరిట 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆ చారిత్రక కట్టడంపై కాలుష్యం చూపే హానికర ప్రభావాన్ని విస్పష్టంగా వివరించింది. వాయు కాలుష్యం బెడదను వదిలించేందుకు కేంద్రీకృత, సమష్టి, సంఘటిత చర్యల దిశగా కేంద్ర ప్రభుత్వం ఓ కార్యక్రమాన్ని అనుసరిస్తోంది.**

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ) నివేదిక ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా వాయు కాలుష్యం ఏటా 38 లక్షల మందికి పైగా ప్రజలను బలిగొంటోంది. అలాగే 90 శాతానికి పైగా పిల్లలు కలుషిత గాలిని పీల్చాల్సి వస్తోంది. మరోవైపు ప్రపంచంలోని అత్యంత కాలుష్యభరిత నగరాల్లో 14 భారతదేశంలోనే ఉన్నాయి. ముఖ్యంగా ప్రతి శీతాకాలపు ఆరంభంతోపాటు దీపావళి పండుగ సందర్భంగా ఉత్తర భారతంలోని అనేక నగరాలను దట్టమైన కాలుష్య పొగ మేఘం కమ్ముకుంటుంది. ఈ ఏడాది కోవిడ్-19 మహమ్మారి పరిస్థితుల నడుమ వాయు కాలుష్య భయం మరింత తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఏదేమైనా, ఇది గుర్తించిన ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటూనే వాయు కాలుష్యాన్ని తగ్గించే మంత్రదండం ఏదీలేదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. తమతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు, పౌరులు తదితర భాగస్వాములు కూడా

> "కాలుష్యం గురించి భారత్ కు బహుచక్కగా తెలుసు... అంతేకాదు... ఈ సమస్యకు పరిష్కారం అన్వేషించడంలోనూ భాగస్వామిగా ఉంది. స్వచ్ఛ భారత ఉద్యమం, పొగలేని వంటగ్యాస్, ఎల్ఇడి ఉద్యమం, సి.ఎన్.జి-ఆధారిత రవాణా లేదా విద్యుత్ వాహనాలు వంటి అనేకానేక మార్గాల్లో కృషి చేస్తూనే ఉంది. పెట్రోలు వల్ల తలెత్తే కాలుష్యాన్ని తగ్గించడానికి ఇథనాల్ వినియోగంపై మేం చురుగ్గా దృష్టి సారించాం. ఆ మేరకు 100 నగరాల్లో కాలుష్యం తగ్గించడానికి సమగ్ర విధానాల రూపకల్పనలో నిమగ్నమయ్యాం. ఈ మేరకు ఓ సమీకృత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన మార్గం ద్వారా ప్రజా భాగస్వామ్యంతో ముందడుగు వేస్తున్నాం.
>
> **-ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**



### పంజాబ్ రైతుకు ప్రధాన మంత్రి ప్రశంస

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2018 అక్టోబరులో తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా పంజాబ్ కు చెందిన రైతు గుర్బచన్ సింగ్ ను ప్రశంసించారు. ఈ రైతు తన కుమారుడికి పెళ్లి నిశ్చయించిన సందర్భంగా - పంట కోత తర్వాత తమ పొలాల్లో దుబ్బులను తగులబెట్టబోమని వాగ్దానం చేయాల్సిందిగా వధువు తల్లిదండ్రులను కోరారని పేర్కొన్నారు. ఆయన విధించిన ఈ షరతు సమాజం శక్తిని



"పరిశుభ్ర గాలి లభ్యత దినాల సంఖ్య 2016లో కేవలం 106 రోజులు కాగా, 2018లో 218 రోజుల స్థాయికి పెరిగింది. అలాగే 2016 జనవరి 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య అత్యంత వాయు కాలుష్య దినాల సంఖ్య 156 కాగా, 2020లో ఇదే వ్యవధిలో 56 దినాల స్థాయికి తగ్గడం విశేషం."



ఫేస్ బుక్ ప్రత్యక్ష కార్యక్రమంలో భాగంగా 2020 అక్టోబరు 18న కేంద్ర పర్యావరణ-అటవీ - వాతావరణ మార్పుల శాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్

## వాహన కాలుష్యం నియంత్రణ

- పెట్రోలులో ఇథనాల్ మిశ్రమం చేయడాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ మేరకు 2022 నాటికి 10 శాతం, 2030 నాటికి 20 శాతం వంతున పెట్రోల్ లో ఇథనాల్ మిశ్రమం లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్దేశించింది.
- వాహన ఉద్గారాలకు సంబంధించి 'భారత్ ప్రమాణం-4' తర్వాత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 1 నుంచి నేరుగా 6వ దశకు వెళ్లింది. దీనివల్ల వాహనాల వల్ల ఏర్పడే కాలుష్యం 70 శాతం దాకా తగ్గుతుంది.

## పూసా సూక్ష్మజీవి శిథిలీకరణ కాప్సూల్

పొలాల్లో దుబ్బుల దహనం సమస్య పరిష్కారం దిశగా న్యూ ఢిల్లీ లోని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ సూక్ష్మజీవి శిథిలీకరణ క్యాప్సూల్స్ రూపొందించింది. హెక్టారు పొలంలో పంట అవశేషాలు వేగంగా కుళ్లిపోయేలా చేయగల 25 లీటర్ల ద్రావణం తయారీకి ఒక్కొక్కటి రూ.5 ఖరీదు చేసే 4 గుళికలు సరిపోతాయి.

ప్రతిబింబిస్తున్నదని చెప్పారు.

అదే కార్యక్రమంలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ- పంజాబ్ లోని నాభా సమీపాన గల కల్లార్ మజ్రా గ్రామాన్ని కూడా కొనియాడారు. ఈ గ్రామంలోని రైతులు తమ పొల్లాలోని దుబ్బులను తగులబెట్టకుండా వాటిని దున్ని ఇసుకతో కలుపుతారని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వారు వినియోగిస్తున్నారని చెప్పారు. పర్యావరణాన్ని శుభ్రంగా, కాలుష్యరహితంగా ఉంచడంలో కృషి చేస్తున్న ఇలాంటి వారందరూ ఆరోగ్యకర భారతీయ జీవనశైలిని ముందుకు తీసుకెళ్లే రాయబారులుగా అభివర్ణించారు.

"సముద్రంలోని అపార జలరాశి చిన్నచిన్న నీటిచుక్కలతోనే ఏర్పడింది... అదేవిధంగా ఓ చిన్న నిర్మాణాత్మక చర్య సానుకూల పర్యావరణాన్ని సృష్టించడంలో కీలకపాత్ర పోషిస్తుంది" అని ప్రధాన మంత్రి చెప్పారు.

## ఎక్యూఐ తెలిపే మొబైల్ యాప్ లు

**సమీర్:** ప్రజలకు వాయు నాణ్యత సమాచారం తెలిపే 'సమీర్' 2017 అక్టోబరులో మొదలైంది. వాయుకాలుష్య కార్యకలాపాల పైనా ఇందులో ఫిర్యాదు చేయవచ్చు. వాయునాణ్యత సమాచార సేకరణ, పంపిణీలు ఓ కేంద్రీకృత ప్రదేశం నుంచి సాగుతాయి. కేంద్ర కాలుష్య నియంత్రణ సంస్థ ప్రచురించే 'జాతీయ వాయు నాణ్యత సూచీ' (ఎక్యూఐ)పై గంటకోసారి తాజా సమాచారం సహా వాయునాణ్యత తాజా స్థితిని ఈ యాప్ ఎప్పటికప్పుడు అందిస్తుంది.

**సఫర్:** వాయునాణ్యత, వాతావరణంపై సమగ్ర ముందస్తు హెచ్చరిక వ్యవస్థ (సఫర్)ను 72 గంటలు ముందే వాయునాణ్యత, వాతావరణం అంచనా కోసం ప్రారంభించారు. ఢిల్లీ, పుణె, ముంబయి, అహ్మదాబాద్ నగరాల్లో సఫర్ పని చేస్తోంది.

## వాయు నాణ్యత పెంచేందుకు కార్యాచరణ ప్రణాళిక

- కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక 'జాతీయ పరిశుభ్ర వాయు కార్యక్రమాన్ని' ప్రారంభించింది. ఈ కార్యక్రమం నిర్దిష్ట వ్యవధిలో జాతీయస్థాయి వ్యూహంతో సమగ్ర కాలుష్య నియంత్రణకు కృషి చేస్తుంది. ఆ మేరకు 2017 ప్రాతిపదిక సంవత్సరంగా 2024కల్లా దేశం మొత్తంమీద పిఎం-10, పిఎం-2లలో 20–30 శాతం తగ్గింపు సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.
- భారత-గంగా మైదాన ప్రాంత పరిధిలోని వాయునాణ్యత సాధించలేని 102 నగరాలను 2011-2015 మధ్య కాలంలో గాలి నాణ్యత, 2014/2018 మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రాతిపదికన గుర్తించింది. ఈ నగరాలన్నిటిలోనూ గాలి నాణ్యత మెరుగుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికలను ఆమోదించింది.
- ఎన్.సి.ఆర్ వాయు కాలుష్య నివారణ, నియంత్రణ, ఉపశమన చర్యల అమలు కోసం నిర్దిష్ట వ్యవధిని, సంస్థలను నిర్దేశిస్తూ రూపొందించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం 2018లోనే ప్రకటించింది.
- ఎన్.సి.ఆర్ లో వాయు కాలుష్య నిరోధం, నియంత్రణ, ఉపశమనం కోసం దశలవారీ ప్రతిస్పందన కార్యాచరణ ప్రణాళికను 2017 జనవరి 12న ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా 'ఓ మోస్తరు నుంచి అల్ప, అత్యల్ప, తీవ్ర, అత్యంత తీవ్ర' ఎక్యూఐ పరిమితులకు తగిన చర్యలను, అమలు సంస్థలను గుర్తిస్తుంది.

## దుబ్బుల దహనం నిరోధానికి చర్యలు

- దుబ్బుల నిర్వహణ కోసం ప్రభుత్వం రాష్ట్రాలకు రూ.1,700 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం దుబ్బుల దహనం నిరోధక యంత్రాల కోసం సహకార సంస్థలకు 80 శాతం, వ్యక్తులకు 50 శాతం వంతున ప్రభుత్వం రాయితీ ఇస్తోంది.
- ఉత్తర ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాల్లో తీవ్రత అధికంగా గల ప్రాంతాలను గుర్తించింది. వీటిపై మరింత శ్రద్ధ వహించాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.
- రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన సహా వాటిపై చర్చ కూడా పూర్తయింది. త్వరలోనే ఇవి అమలు అవుతాయి.

ఈ సమస్య నుంచి ఉపశమనానికి తమవంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని నొక్కిచెబుతోంది. అయినప్పటికీ, వాయు కాలుష్యం నియంత్రణ దిశగా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.

ఉత్తరాది రాష్ట్రాల్లో- ముఖ్యంగా ఢిల్లీలో శీతాకాలం సందర్భంగా వాయు కాలుష్యం సమస్య రెట్టింపు అవుతూంటుంది. మానవ తప్పిదాలతోపాటు వాతావరణ, భౌగోళిక పరిస్థితులు కూడా ఈ దుస్థితికి కారణాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2020 సెప్టెంబర్ 29న కేంద్ర పర్యావరణ-అటవీ-వాతావరణ మార్పులశాఖ మంత్రి ప్రకాష్ జావడేకర్ ఏమన్నారంటే- "వాయు కాలుష్యాన్ని ఒక్క దెబ్బతో తుదముట్టించే ఆయుధమేదీ లేదు. వాతావరణ, భౌగోళిక కారకాలతోపాటు ఏటా 2-3 నెలలపాటు మానవ కల్పిత అంశాలు పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులను చక్కదిద్దడానికి కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వం, పొరుగు రాష్ట్రాలు సహా పౌరులు కూడా చేయికలిపి ఏకకాలంలో కాలుష్య నివారణకు కృషి చేయడం ఎంతయినా అవసరం. ఇది అందరి ఉమ్మడి బాధ్యత" అని స్పష్టం చేశారు. ■

# ఇల్లులేని ప్రతి ఒక్కరికీ 2022కల్లా స్వగృహం

**ప్రతి ఒక్కరికీ అన్నవస్త్రాలు కనీస అవసరాలు కాగా, సొంత గూడు ఉండాలన్నది ఓ స్వప్నం. అయితే, పట్టణ-గ్రామీణ ప్రాంతాల్లోని భారతీయులలో అధిక శాతం నేటికీ తలదాచుకునే గూడు కోసం కలలు కంటూనే ఉన్నారు. ఇలాంటి ఇల్లులేని వారందరి వేదననూ తొలగిస్తూ ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై)' పథకాన్ని ప్రవేశపెట్టింది.**



సొంత ఇల్లు అన్నది ప్రతి వ్యక్తికీ కనీస అవసరం. కానీ, పిల్లల చదువు, కుటుంబ ఆరోగ్యం, ఇతర నిత్యావసరాల నిర్వహణ తదితర ముఖ్యమైన అవసరాలను తీర్చుకుంటూ, సమాజంలో అట్టడుగునగల చాలామందికి ఇది కలగానే మిగిలిపోతోంది. ఇల్లులేని వారికి గూడు కల్పించేందుకు ఇప్పటిదాకా చేపట్టిన అన్ని పథకాలూ వివిధ కారణాలవల్ల ఆ లక్ష్యసాధనలో విఫలమయ్యాయి. పారదర్శకత లోపం ఇందులో ఒకటి. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2015లో ప్రారంభమైంది. అణగారిన వర్గాలకు

> "ఇల్లు అంటే చక్కని జీవితం గడపగల ప్రతి సదుపాయం లభించే ప్రదేశం; కుటుంబానికి ఆనందం కలిగించే స్థలం.. ఇంట్లో ప్రతి ఒక్కరికీ ఒక కల. 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పరమోద్దేశం ఇదే. ఆ మేరకు దేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకునే నాటికల్లా ప్రతి పేదకూ సొంత ఇంటిని కానుకగా ఇవ్వాలన్న స్వప్నాన్ని సాకారం చేసుకోవడమే మా ధ్యేయం."
>
> **- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ

| లక్ష్యం | నమోదు | ఆమోదం | పూర్తయిన ఇళ్లు | నిధుల బదిలీ |
|---|---|---|---|---|
| 2,26,98,288 | 1,84,75,380 | 1,71,00,848 | 1,18,21,595 | Rs 1,65,861 CR |

సామాజిక-ఆర్థిక, కుల గణన (SECC) పారామితుల ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేశాక గ్రామసభల ద్వారా ధ్రువీకరణ జరుగుతుంది. స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ (SBMG)వంటి ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలతో 'పిఎంఎవై- గ్రామీణ' పథకం అనుసంధానమై ఉంటుంది. తదనుగుణంగా ఎస్.బి.ఎం.జి కింద మరుగుదొడ్ల కోసం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లేదా ఇతర పథకాల సహకారంతో రూ.12,000 దాకా సహాయం అందించబడుతుంది.

## పిఎంఎవై-జి కోసం అర్హతలు

- ఇల్లు లేని లేదా కచ్చా గోడ, పైకప్పుతో గరిష్ఠంగా 2 గదుల ఇల్లున్న కుటుంబాలు
- 25 ఏళ్లు పైబడిన అక్షర జ్ఞానం గల పెద్దలు లేని కుటుంబాలు
- 16 నుండి 59 ఏళ్ల మధ్య వయస్కులైన పురుష సభ్యుల్లేని కుటుంబాలు
- వికలాంగులుండి/ వయోజన పెద్దల్లేని కుటుంబాలు
- రోజుకూలీ శ్రమతో జీవించే భూమిలేని పేదలు
- షెడ్యూల్డ్ కులం (ఎస్సీ)/ తెగ (ఎస్టీ), అల్ప సంఖ్యాకవర్గాలు



- మైదాన ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ రూ. 1.20 లక్షల ఆర్థిక సహాయం వంతున ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరిస్తాయి.
- హిమాలయ ప్రాంత/ఈశాన్య భారత రాష్ట్రాలు సహా జమ్ముకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంత పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు ఈ నిష్పత్తి 90:10గా ఉంటుంది అంటే- ప్రతి ఇంటికీ రూ. 1.30 లక్షల ఆర్థిక సహాయం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం వంతున నిర్మాణ వ్యయాన్ని భరిస్తాయి.
- కొత్తగా ఏర్పడిన లడఖ్ సహా అటువంటి కేంద్రపాలిత ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణానికి 100 శాతం ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వమే అందజేస్తుంది.

## అనర్హతలు

- ద్విచక్ర-త్రిచక్ర-చతుశ్చక్ర మోటారు వాహనం, వ్యవసాయ పరికరాలు లేదా చేపలవేట పడవ ఉన్నవారికి ఈ పథకం వర్తించదు.
- రూ. 50,000 లేదా అంతకన్నా ఎక్కువ ఖర్చు పరిమితితో కిసాన్ క్రెడిట్ కార్డు గల వ్యక్తులు
- ప్రభుత్వ సేవలో ఉండి నెలవారీ రూ. 10 వేలు మించి ఆదాయం గల కుటుంబాలు
- వృత్తి లేదా ఆదాయపు పన్ను చెల్లించే సభ్యులున్నకుటుంబం
- ల్యాండ్ లైన్ ఫోన్ లేదా ఫ్రిజ్ ఉన్న కుటుంబాలు

పూర్తి పారదర్శకతతో గౌరవప్రదమైన జీవనసౌలభ్య కల్పనను లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు గత ఆరేళ్లలో దేశవ్యాప్తంగా 2.25 కోట్ల ఇళ్లను ప్రభుత్వం అప్పగించింది. గ్రామీణ, పట్టణ పరిస్థితులకు ఈ పథకంలో ప్రత్యేక నిబంధనలున్నాయి. అయితే, పిఎంఎవై (పట్టణ), గ్రామీణ మిషన్ల కింద 2022 నాటికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ గృహ నిర్మాణమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పథకం కేవలం నిరుపేదలు, పేదలు, వెనుకబడిన వర్గాలకు మాత్రమేగాక మధ్యతరగతి

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)

**లబ్ధిదారులకు 30 చదరపు మీటర్ల ఇంటిని సమకూర్చే ఈ పథకం 2015 జూన్ 25న ప్రారంభమైంది.**

**పిఎంఎవై (పట్టణ) కింద 2022కల్లా 1.12 కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి దిశగా ఈ పనుల వేగాన్ని అంచనా వేయొచ్చు. ఆ మేరకు ఇప్పటిదాకా 1.07 కోట్ల ఇళ్ల నిర్మాణానికి ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 35 లక్షల ఇళ్లను అప్పగించగా మరో 67 లక్షలకు పైగా ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది ఆగస్టులో 10 లక్షలకు పైగా ఇళ్లకు 'కేంద్ర మంజూరు-పర్యవేక్షణ కమిటీ' అనుమతి ఇచ్చింది. ఈ పథకం కింద మొత్తం వ్యయం రూ. 6.49 లక్షల కోట్లు కాగా, కేంద్రం వాటా రూ. 1.72 లక్షల కోట్లకుగాను నేటిదాకా రూ. 76,753 కోట్లు మంజూరు చేసింది.**

### పిఎంఎవై-పట్టణ కోసం అర్హతలు

- వార్షికాదాయం రూ.3 లక్షల దాకా ఉన్న ఆర్థికంగా బలహీనవర్గాలు (ఇడబ్ల్యుఎస్)
- వార్షికాదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల మధ్యగల అల్పాదాయ వర్గాలు(ఎల్ఐజి)
- వార్షికాదాయం రూ. 12 లక్షల లోపుగల మధ్యాదాయ సమూహం (ఎంఐజి); వీరికి రూ. 2.35 లక్షల రుణ సంధాన రాయితీ పొందే అర్హత ఉంటుంది
- వార్షికాదాయం రూ. 18 లక్షల కన్నా తక్కువగల మధ్యాదాయ వర్గం (ఎంఐజి)-II; వీరికి రూ. 2.35 లక్షల రుణ సంధాన రాయితీ పొందే అర్హత ఉంటుంది

### గృహ నిర్మాణంలో సహాయం

మంచినీరు, మురుగు పారుదల, మరుగుదొడ్డి వంటి సౌకర్యాలతో ఇళ్లు నిర్మించబడతాయి. 'ఇడబ్ల్యుఎస్, ఎల్ఐజి' వర్గాలకు వడ్డీపై రూ. 1 లక్ష నుంచి రూ. 2.30 లక్షల దాకా రాయితీ లభిస్తుంది. ఇక సొంత ఇంటి పునర్నిర్మాణం కోసం రూ. 1.5 లక్షల మేర రుణం అందుబాటులో ఉంటుంది.

### అందుబాటు అద్దెతో ఇళ్ల పథకం (ఎ.ఆర్.హెచ్.ఎస్)

ఓ నగరంలో సొంత ఇల్లున్న వ్యక్తులు పిల్లలకు మెరుగైన విద్య లేదా తమ ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర నగరాలకు వెళ్లాల్సిన అవసరం తరచూ ఏర్పడుతూంటుంది. ఇలాంటివారి కోసం పిఎంఎవై-పట్టణ పథకంలో భాగంగా అందుబాటు అద్దెతో రెండు పడకగదుల వసతితో గృహ సముదాయాల నిర్మాణం చేపడతారు. వలస కార్మికుల కోసం ఈ ఇళ్లు 2022 మార్చికల్లా అందుబాటులోకి వస్తాయి. స్థానిక మార్కెట్ సర్వే లేదా ఆపరేటర్లు లేదా సంస్థల అంచనా మేరకు పట్టణ స్థానిక సంస్థ ఈ ఇళ్లకు అద్దెను నిర్ణయిస్తుంది. రెండేళ్లకు ఒకసారి అద్దెను 8 శాతం దాకా సవరించవచ్చు.

### ప్రయోజనం పొందేవారెవరు

ఈ పథకం కింద వలస కార్మికులు, పట్టణ పేదలు, రిక్షా కార్మికులు, వీధి వర్తకులు, విద్యా-వైద్య రంగాల్లో పని చేసేవారితోపాటు 'ఇడబ్ల్యుఎస్, ఎల్ఐజి' వర్గాలకు చెందిన విద్యార్థులు, మరే ఇతర నగరంలోనైనా ఈ పథకం కింద లబ్ధిపొందినప్పటికీ మరో నగరానికి మారినవారు కూడా అర్హులే.

### మహిళలకు సాధికారత

మునుపటి గృహనిర్మాణ పథకాల తరహాలో కాకుండా 'ఇడబ్ల్యుఎస్, ఎల్ఐజి' వర్గాల మహిళలకు సాధికారత కల్పనకు పీఎంఏవై ప్రాధాన్యమిస్తుంది. తదనుగుణంగా ఈ పథకం కింద మహిళలు తప్పనిసరిగా కుటుంబ పెద్ద లేదా యజమాని లేదా సహ-యజమానిగా ఉండాలి.

### అవినీతికి అవకాశం లేదు

- లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం-అప్పగింత ప్రక్రియ మొత్తం పూర్తి పారదర్శకంగా ఉంటుంది.
- ఇళ్ల నిర్మాణంపై కచ్చితమైన పర్యవేక్షణతోపాటు పనుల ప్రగతినిబట్టి నిధులు విడుదలవుతుంటాయి.

**డిజిటల్ ప్లాట్ ఫామ్:**

**పిఎమ్ఎవై-జి: WWW.PAYG.NIC.IN.**


**పిఎమ్ఎవై-యు: WWW.PMAYMISS.GOV.IN**

వారికీ ఉద్దేశించబడింది. డిజిటల్ ధ్రువీకరణ ద్వారా ప్రభుత్వం 'పీఎంఏవై'ని పూర్తి పారదర్శకం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారుల ఎంపికలో 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా నిర్దేశించుకుంది. కాగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల మధ్యప్రదేశ్లోని లబ్ధిదారులతో 'గృహ ప్రవేశం' కార్యక్రమంద్వారా ప్రసంగించారు, ఇక్కడ 'పీఎంఏవై-గ్రామీణ' కింద 1.75 లక్షల ఇళ్లను లబ్ధిదారు కుటుంబాలకు అప్పగించారు. ■

# రెక్కలు తొడిగిన నవభారత నూతన ఆవిష్కరణలు

మానవాళి చరిత్ర అంటేనే సరికొత్త ఆవిష్కరణల చరిత్ర. బహుశా అది చక్రం కనుక్కోవటంతోనే మొదలైంది. చరిత్ర పూర్వకాలం నుంచి ఇప్పటి డిజిటల్ శకం దాకా ప్రపంచవ్యాప్తంగా మానవజీవితాలను మార్చింది ఈ నవకల్పనలే. ఈ ఉజ్వల గాథలో భారతదేశం కూడా చెప్పుకోదగిన పాత్ర పోషించింది. దాని సమాజ సమస్యలను పరిష్కరించుకోవటానికి ఆ పాత్రను ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉంది. ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధికి నాలుగు అంశాలు కీలకం- శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పౌర సమాజం, పరిశ్రమ, ప్రభుత్వం. సరికొత్త ఆవిష్కరణలతో భారత్ కేవలం ఈ అంశాలను అనుసంధానం చేయటమే కాదు, కొత్త విజయ గాథలు లిఖిస్తోంది. 2024-25 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న భారత్ ఆకాంక్షలో నవకల్పనలు ఎంతో కీలకం. ఈ లక్ష్యాల సాధనకోసం 2016 లో అటల్ ఇన్నొవేషన్ మిషన్ ప్రారంభించారు.





## మొదటి కథ

అహమ్మదాబాద్ లోని ఒక స్కూల్లో పదో తరగతి విద్యార్థి ఆదిత్య రాజ్ పుత్. లైసెన్స్ లేని ద్విచక్రవాహనం వల్ల అతని గురువు ఒకాయన యాక్సిడెంట్ బారిన పడ్డారు. లైసెన్స్ లేనివారు వాహనం నడిపే వీలులేకుండా చేయాలన్న ఆలోచనతో తన మిత్రులు విమల్ మహేశ్వరి, లేఖ్ పటేల్, మధిష్ పరేఖ్ తో కలిసి దానిమీద పనిచేయటం మొదలుపెట్టాడు. ఒక స్మార్ట్ లాక్ కు రూపకల్పన చేశాడు. యజమాని తన డ్రైవింగ్ లైసెన్స్ సాయంతో మాత్రమే నడపగలిగే ఒక నమూనా తయారు చేశాడు. వాడకందారుడి ఫోన్లోని ఒక యాప్ తో ఈ వ్యవస్థ అనుసంధానమవుతుంది. అనుమతి లేనివారు నడపబోయినా ఫోన్ దాని యజమానిని అప్రమత్తం చేస్తుంది.

## రెండో కథ

ప్రపంచమంతటా మనుషుల చావుకు ప్రధాన కారణం గుండెపోటు. సకాలంలో వైద్య సాయం అందకపోవటం వల్లనే ఎక్కువ మంది గుండెపోటు వల్ల మరణిస్తూ ఉంటారు. అహమ్మదాబాద్ మణినగర్ లోని బెస్ట్ హై స్కూల్ విద్యార్థులు విమల్, రోణిత్ కలిసి చేతికి ఒక బ్యాండ్ లాగా ధరించగలిగే వాచ్ ఒకటి తయారు చేశారు. అది ఇసిజి లో మార్పులను అధ్యయనం చేస్తూ, గుండెపోటు రావటానికి అరగంట ముందే అప్రమత్తం చేస్తుంది. రెండు ప్రాణరక్షక ఔషధాలను విడుదల చేయటంతో బాటు దగ్గరలో ఉన్న ఆస్పత్రిని, బాధితుడి బంధువులను దానంతట అదే అప్రమత్తం చేస్తుంది.

ఉత్సాహంతో ఉరకలేసే యువ మస్తిష్కాలు కొత్త ఆలోచనలకు నిలయాలు. అయితే, 2016 వరకు తగిన వేదికలు లేకపోవటంతో పిల్లల కొత్త ఆలోచనల కథలను వినేవాళ్ళు కరువయ్యారు. బాలల మస్తిష్కాల శక్తిసామర్థ్యాలను గ్రహించిన మీదట ప్రభుత్వం అటల్ ఇన్నొవేషన్ మిషన్ ను ప్రారంభించింది. ఇది అలాంటివారికి ఒక వేదిక కల్పించటంతో బాటు మిగిలిన విద్యార్థులు కూడా కొత్తగా ఆలోచించేలా ప్రోత్సహిస్తుంది. ఈ కృషి ఇప్పుడు ఫలాలనివ్వటం మొదలైంది. గ్లోబల్ ఇన్నొవేషన్ ఇండెక్స్-2020 లో భారత్ 48వ స్థానానికి ఎగబాకింది. ఈ మిషన్ ఇప్పుడు అందరి పొగడ్తలూ అందుకుంటోంది. 2015లో భారత్ ఇదే సూచి లో 81వ స్థానంలో ఉండేది.

# భారత్: అభివృద్ధికి చోదకశక్తి

**నవకల్పనను, వ్యాపార దక్షతనూ పెంచటం ద్వారా సైన్స్ నూ, ఆవిష్కరణనూ అనుసంధానించే వంతెన నిర్మాణం అర్థం చేసుకుందాం. అప్పుడే అభివృద్ధికి అవసరమైన నాలుగు స్తంభాలూ ఏకకాలంలో ముందుకు సాగుతాయి. నవభారత నిర్మాణపు కల సాకారమవుతుంది.**

AIM అటల్ ఇన్నొవేషన్ మిషన్


● సమస్య


● ఆలోచన


● పరిష్కారం

## అటల్ టింకరింగ్ లాబ్స్

(స్కూల్ స్థాయిలో నవకల్పన)

| లక్ష్యం | ఏర్పాటైనవి |
|---|---|
| 10,000 స్కూళ్ళు | 5400, మిగిలినవి 2021 మార్చినాటికి |

**రూ 20** లక్షల చొప్పున ఒక్కో స్కూలుకు సహాయం

- భారత్ లో పది లక్షల మంది బాలలను కొత్తరకం ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దటానికి ఎఐఎం దేశవ్యాప్తంగా స్కూళ్లలో అటల్ టింకరింగ్ లేబరేటరీస్ ఏర్పాటు చేసింది.
- యువ మస్తిష్కాలలో ఆసక్తి, సృజనాత్మకత, ఊహాశక్తి పెంచటం దాని లక్ష్యం. ఆలోచనా విధానాన్ని, లెక్కించే సామర్థ్యాన్ని, అభ్యసనంలో అనుసరణీయతను అలవరచటం కూడా దాని ధ్యేయం.
- స్వయంగా తయారు చేసుకోవటానికి, నవకల్పనల నైపుణ్యాన్ని పొందటానికి కావాల్సిన పని ప్రదేశాన్ని ఎ.ఎల్.టి కల్పిస్తుంది. 6-10 తరగతుల మధ్య విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథ్స్ (స్టెమ్) భావనలు అర్థం చేసుకోవటానికి పరికరాలు రూపొందిస్తారు.
- ఎటిఎల్ కింద ఒక్కో స్కూలుకు గ్రాంట్-ఇన్ -ఎయిడ్ కింద ఎఐఎం రూ. 20 లక్షలు సమకూరుస్తుంది.
- ఇందులో ఏకమొత్తంగా అవసరమయ్యే స్థాపన వ్యయం కింద రూ. 10 లక్షలు, నిర్వహణ వ్యయం కోసం రూ. 10 లక్షలు చొప్పున గరిష్ఠంగా ఐదేళ్లపాటు అందిస్తారు.
- జులై వరకు దేశవ్యాప్తంగా 660 కి పైగా జిల్లాల్లో 5,100 అటల్ టింకరింగ్ లాబ్స్ స్థాపించి 20 లక్షల మంది విద్యార్థులకు చేరువయ్యారు.
- 2021 మార్చి నాటికి 10,000 పాఠశాలలకు చేరుకోవటం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## అటల్ ఇన్‌క్యుబేషన్ సెంటర్ (ఎఐసి)

(వ్యాపార దక్షత పెంచే వాతావరణం కల్పించటం)

**101** కేంద్రాల్లో — అస్సాం వ్యవసాయ విశ్వవిద్యాలయం, బనస్థలి విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం మరికొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి.




- విశ్వవిద్యాలయ, ఎన్.జి.ఒ, ఎస్ఎంఇ, కార్పొరేట్ పరిశ్రమ స్థాయిలలో ప్రపంచ స్థాయి ఎఐసి లు ఏర్పాటు చేయాలన్నదే ఎఐఎం లక్ష్యం. ప్రతి రాష్ట్రంలో, ప్రతి రంగంలో సుస్థిరమైన స్టార్టప్స్ విజయవంతంగా ఎదగటానికి ఇది ప్రోత్సహిస్తుంది.
- ప్రపంచస్థాయి ఇన్‌క్యుబేషన్ కేంద్రాలను తయారీ, రవాణా, ఇంధనం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, నీరు, పారిశుద్ధ్యం లాంటి రంగాలలో నెలకొల్పటానికే ఎఐసి లు ఏర్పడ్డాయి.
- ఎఐసి ల ఏర్పాటుకు ఎఐఎం గరిష్ఠంగా ఐదేళ్లకు రూ. 10 కోట్ల వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ గా ఇస్తుంది. ఈ మొత్తాన్ని మూలధన అవసరాలకు, నిర్వహణ అవసరాలకు వాడుకోవచ్చు.
- దరఖాస్తుదారు వాడకానికి సిద్ధంగా ఉన్న కనీసం 10,000 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశాన్ని ప్రత్యేకంగా ఎఐసి వాడకానికి ఇవ్వాలి.
- మహిళా సారధ్యంలోని ఇన్ క్యుబేటర్లను, వ్యాపార దక్షత గల స్టార్ట్ అప్ లను ఎఐఎం బలంగా ప్రోత్సహిస్తుంది. ఎఐఎం ఇప్పటిదాకా 68 ఇన్ క్యుబేషన్ కేంద్రాలు నెలకొల్పింది.

## అటల్ కమ్యూనిటీ ఇన్నొవేషన్ సెంటర్

- దేశంలో స్థానిక సమూహాల నవకల్పనలకు మద్దతుగా ఈ మిషన్ ఈ చొరవ తీసుకుంది.
- సమాజానికి సేవ చేసే విధంగా పరిష్కారం కనుక్కునే దిశలో సాగే నవకల్పనల స్ఫూర్తిని ప్రోత్సహించటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందింది.
- దేశంలో ఎలాంటి సేవలూ అందని, లేదా పాక్షికంగా మాత్రమే అందుకున్న వర్గాల మీద ఇది దృష్టి సారిస్తుంది. ప్రస్తుతం అలాంటి వారికోసం చురుకైన స్టార్టప్, నవకల్పనల వ్యవస్థ ఏదీ లేదు.
- ఈ ప్రతిపాదిత ప్రాధాన్యతా ప్రాంతాలలో టైర్ 1 మెట్రో నగరాలు, టైర్ 2, టైర్ 3 నగరాలు, స్మార్ట్ సిటీస్, ఆకాంక్షాపూరిత జిల్లాలు, ఈశాన్య ప్రాంతం, జమ్మూ-కశ్మీర్, దేశంలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాలు ఉన్నాయి.
- ఇది విశిష్టమైన, రాయితీలతో కూడిన పరిష్కార మార్గాలు సూచిస్తూ విద్యార్థులకు, పరిశోధకులకు లేదా ఎవరైనా వ్యక్తులు/బృందాలకు వారి కొత్త ఆలోచనలకు రూపమిచ్చేలా ప్రోత్సహిస్తుంది.



## అటల్ న్యూ ఇండియా చాలెంజ్ (ఎ ఎన్ ఐసి)



- భారత్ ఎదుగుదలకు కీలకమైన అంశాల్లో నవకల్పనలను రాయితీలతో ప్రోత్సహించటం ఎఐఎం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి
- ఆరోగ్య, గృహనిర్మాణ, ఇంధన, జల విభాగాల్లో పరిష్కారం చూపే ఆవిష్కరణలు సమాజంలోని అన్నివర్గాల జీవితాలను ప్రభావితం చేస్తాయి.
- వివిధ మంత్రిత్వశాఖలు, కేంద్ర ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో మొత్తం 24 రకాల సవాళ్ళను ఆవిష్కరించారు.
- దీని కింద నవకల్పనలను ఆరు నెలల్లోగా మార్కెట్లలో ఆవిష్కరించవలసి ఉంటుంది.

| | |
|---|---|
| రూ **50** లక్షలు | పరిశోధనకు కేటాయింపు, అది ఒకటి నుంచి ఒకటిన్నర ఏళ్లలో ఫలితం చూపాలి |



## మార్పుకు శిక్షణ

(ప్రపంచ స్థాయి ప్రతిభకు శిక్షణ)

- ఎఐఎం కింద ఎటిఎల్, స్టార్టప్స్, ఇన్ క్యుబేటర్స్ కు చెందిన వేలాది విద్యార్థులకు మార్గదర్శనం చేయగల నాయకులను వినియోగించుకోవటం కోసం చేపట్టిన వ్యూహాత్మకమైన జాతి నిర్మాణ కార్యక్రమం ఇది.
- అలాంటి లాబ్స్ లేదా స్టార్టప్స్/ఇన్ క్యుబేటర్స్ లో వారానికి 1-2 గంటలు వెచ్చించగలవారు, యువతలో భవిష్యత్ నైపుణ్యాలను పెంచుతూ, నవకల్పనల ఆలోచనలను, వ్యాపార దక్షతను పెంపొందించేవారిని గురువులుగా ప్రకటించారు.
- ఈ లాబ్ లు ఒక చట్రంలో ఉంటూ, బోధన కోసం పనిచేయటానికి బదులు శక్తిని వెలికితీయటానికి పని చేస్తాయి.

## ఎఐఎం అంటే ఏమిటి?

దేశంలో నవకల్పనలను, వ్యాపారదక్షతను పెంచేందుకు ప్రభుత్వం తీసుకున్న చొరవ ఫలితం అటల్ ఇన్నొవేషన్ మిషన్ (ఎఐఎం). నీతి ఆయోగ్ నెలకొల్పిన ఈ ఎఐఎం లక్ష్యం- ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో నవకల్పనలు ప్రోత్సహించేలా కొత్త కార్యక్రమాలు, విధానాలు రూపొందించటం. వివిధ భాగస్వాములకు ఒక వేదిక కల్పించి పరస్పర సహకారానికి అవకాశమివ్వటం. దేశంలో నవకల్పనల వ్యవస్థను పర్యవేక్షించేలా ఒక గొడుగులాంటి నిర్మాణాన్ని సృష్టించటం.

## ఎఐఎం వెనుక ఆలోచన

మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్, జై కిసాన్ నినాదమిచ్చారు. ఆ తరువాత ప్రధాని వాజ్ పేయ్ జై విజ్ఞాన్ జోడించారు. ప్రధాని నరేంద్ర మోదీ మరో అడుగు ముందుకేసి జై అనుసంధాన్ చేర్చారు. ఇది కేవలం నినాదం కాదు, ప్రభుత్వ దూరదృష్టి.

కేంద్ర, రాష్ట్ర విభాగాలు, రంగాలవారీ నవకల్పన పథకాలను సమన్వయం చేస్తూ ఒక చట్రంలా పనిచేసే సంస్థగా ఎఐఎం ఏర్పాటై కీలకపాత్ర పోషిస్తోంది. నవకల్పనను, వ్యాపారదక్షతను వేరు వేరు స్థాయిలలో – హయ్యర్ సెకండరీ స్కూల్స్, సైన్స్, ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యాసంస్థలను, ఎస్ఎంఇ /

- **అర్హులైన దరఖాస్తుదారులు:** యుజిసి, ఎఐసిటిఇ అనుబంధ యూనివర్సిటీలు, కాలేజీలు, దేశంలో శాస్త్ర సాంకేతికతను పెంపొందించటంలో అనుభవం ఉన్న ఐటిఐ తదితర టెక్నికల్ డిప్లొమా కాలేజ్ లు.
- **నిధులిచ్చే విధానం:** ఈ కేంద్రాలను ఏర్పాటును పిపిపి పద్ధతిలో లేదా ప్రభుత్వ రంగసంస్థలు, మరికొన్ని సంస్థల మద్దతుతో ఏర్పాటు చేస్తారు. ఎఐఎం నుంచి గరిష్ఠంగా రూ. 2.5 కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ గా అందుతుంది.




"మనిషి ప్రవర్తన నిరంతరం మారుతూ ఉంటుంది. ప్రతికాలంలోనూ మారుతూ తనను తాను దిద్దుకుంది. నవకల్పన ఆగిపోతే జీవితం స్తంభిస్తుంది. వ్యవస్థ నిర్జీవమవుతుంది. నిర్జీవ వ్యవస్థలో జీవితం పేలవంగా ఉంటుంది. అందుకే నవకల్పన అనేది ప్రతిసమాజానికీ, ప్రతికాలానికీ తప్పనిసరి. మనం నవకల్పనల వాతావరణం సృష్టించాలి."

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

ఎంఎస్ఎంఇ పరిశ్రమను, కార్పొరేట్, ఎన్.జి.ఒ స్థాయిలో ఎఐఎం ప్రోత్సహిస్తుంది.

## ఎఐఎం లక్ష్యం

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు/స్టార్టప్స్ కోసం జాతీయ స్థాయిలో చిన్నవ్యాపార నవకల్పన, పరిశోధన, అభివృద్ధి సంస్థ ఒకటి ఏర్పాటు చేయటం, దేశ సామాజిక, ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సిఎస్ఐఆర్ (శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనామండలి), ఐసిఎఆర్ (భారత వ్యవసాయ పరిశోధనామండలి), ఐసిఎంఆర్ (భారత వైద్య పరిశోధనా మండలి) వంటి ప్రధాన పరిశోధనా సంస్థలలో శాస్త్రసాంకేతిక నవకల్పనలను పునరుత్తేజితం చేయటం ఎఐఎం దీర్ఘకాల లక్ష్యాలు.

## ఆత్మనిర్భర్ భారత్ ఎరైజ్-అటల్ న్యూ ఇండియా చాలెంజ్ (ఎఎన్ఐసి)

పరిశోధన ఫలితాలను, నవకల్పనలను భారత ఎంఎస్ఎంఇ లలోను, స్టార్టప్స్ లోను ప్రోత్సహించటానికి 2020 సెప్టెంబర్ లో నీతి ఆయోగ్ సంస్థ ఆత్మనిర్భర్ భారత్ ఎరైజ్-అటల్ న్యూ ఇండియా ఛాలెంజ్ ను ప్రారంభించింది. భారత స్టార్టప్స్, ఎంఎస్ఎంఇ లలో పోటీ తత్వాన్ని నింపటం ఈ జాతీయ కార్యక్రమ లక్ష్యం. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు, విభాగాలే తొలి కొనుగోలుదారులు అయ్యేలా ఎప్పటికప్పుడు సరికొత్త ఉత్పత్తులు, కొత్త పరిష్కారాలు అందించటం ఆత్మనిర్భర్ భారత్ ఎరైజ్-ఎఎన్ఐసి లక్ష్యం. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో), రక్షణ, ఫుడ్ ప్రాసెసింగ్, ఆరోగ్య, కుటుంబసంక్షేమ, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖలు, వాటికి సంబంధించిన పరిశ్రమలు ఈ కార్యక్రమాన్ని ముందుకు నడుపుతాయి. ఆయా రంగాల సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు సహకరిస్తాయి. ఆత్మనిర్భర్ భారత్ ఎరైజ్-ఎఎన్ఐసి కార్యక్రమం ప్రధాని పిలుపునిచ్చిన మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లకు అనుగుణంగా సాగుతూ భారత ఎంఎస్ఎంఇ రంగానికి వేగాన్నందించేందుకు ఉపకరిస్తుంది.

## ఎఐఎం-సిరియస్ ఇన్నొవేషన్ ఫెస్టివల్

భారత్, రష్యా విద్యార్థుల మధ్య నవకల్పనల సహకారాన్ని ప్రోత్సహించటానికి భారతదేశపు అటల్ ఇన్నొవేషన్ మిషన్ (ఎఐఎం), రష్యాకు చెందిన సిరియస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ మధ్య 2018లో ఒక అవగాహనా ఒప్పందం కుదిరింది. అప్పటినుంచి ఎఐఎం-సిరియస్ ఇన్నొవేషన్ ఫెస్టివల్ ఏర్పాటు చేసి నవకల్పనలో సహకార ధోరణిని ప్రోత్సహించుకుంటూ

**అటల్ కమ్యూనిటీ ఇన్నొవేషన్ సెంటర్: దేశంలో టైర్2, టైర్-3 నగరాలతో సహా ఎలాంటి సేవలూ అందని, లేదా పాక్షికంగా మాత్రమే అందుకున్న వర్గాలలో జనసమూహాన్ని కేంద్రంగా చేసుకునే నవకల్పనను, ఆలోచనను ప్రేరేపిస్తుంది.**

# ౨౦౩౦ నాటికి వినూత్న, వ్యాపారోత్సాహ భారత్

భారతదేశాన్ని 2030 నాటికి అత్యంత నైపుణ్యవంతమైన, వినూత్నమైన, వ్యాపారోత్సాహవంతమైన దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 2021మార్చి నాటికి 10,000 స్కూళ్లలో అటల్ టింకరింగ్ లాబ్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యం నిర్దేశించుకుంది. ఇప్పటిదాకా 5,400 కు పైగా స్కూళ్ళలో లాబ్ ల ఏర్పాటు పూర్తయింది. ఒక్కో లాబ్ కోసం రూ. 20 లక్షల వంతున కేంద్రం ఇస్తుంది. ఈరోజు 20 లక్షలకు పైగా విద్యార్థులు ఈ లాబ్ లను వాడుకుంటున్నారంటేనే దీని విజయాన్ని అంచనా వేయవచ్చు. దీని ద్వారా దాదాపు రెండున్నర లక్షల మంది కొత్త ఆలోచనతో ముందుకు రావటమో, నమూనా తయారు చేయటమో కూడా జరిగింది.

## ఎటిఎల్ కమ్యూనిటీ డే



## అన్ బాక్స్ టింకరింగ్



## టింకర్ ఫెస్ట్



## టింకరింగ్ మారథాన్



అటల్ టింకరింగ్ లాబ్స్ లేని స్కూళ్ళ విద్యార్థులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా లాబ్స్ ఉన్న స్కూళ్ళకు వెళ్లారు. దగ్గరలో ఎటిఎల్ లేని స్కూళ్ళవారి కోసం ఎటిఎల్ గేట్లు బార్లా తెరచుకున్నాయి. ఎన్.జి.ఒ లు, స్థానిక సంఘాలు నవకల్పనల మీద చర్చావేదికలు నిర్వహించాయి.

అటల్ టింకరింగ్ లాబ్స్ లో ఉపాధ్యాయుల శిక్షణ కూడా సాగుతోంది. ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు ఈ లాబ్ ల సిద్ధాంతం గురించి, అత్యాధునిక సాంకేతిక పరికరాల గురించి శిక్షణ ఇస్తారు. ఇప్పటిదాకా 50,000 మంది శిక్షణ పొందారు

ఇది 1 నుంచి 12 తరగతుల విద్యార్థుల సృజనాత్మకత, నవకల్పనల పండుగ. ఈ రెండు రోజుల కార్యక్రమంలో విద్యార్థులు అనేక పోటీలు, ప్రదర్శనలు, వర్క్ షాపులు, పేరు మోసిన నిపుణుల ప్రసంగ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఒక సమస్యను గుర్తించి, 2022 నాటికి సరికొత్త భారత్ ను సృష్టించాలన్న జాతీయ ఎజెండాకు అనుగుణంగా నవకల్పనతో పరిష్కారం కనుక్కోవటం మీద దృష్టి సారిస్తుంది. తమ లాబ్ ద్వారా తమ పాఠశాల విజయం సాధించి ఇన్నొవేషన్ హబ్ గా మారటానికి ప్రత్యేకత చాటుకునేందుకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అటల్ టింకరింగ్ లాబ్ పాఠశాలలకూ అవకాశం ఉంది.

అటల్ టింకరింగ్ లాబ్స్, సిరియస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ కు చెందిన యువ మేధావులు ముందుకు సాగుతున్నారు.


**2018:** ఎఐఎం-సిరియస్ ఇన్నొవేషన్ ఫెస్టివల్ కు పది మంది రష్యా విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ లో అక్టోబర్ లో ఢిల్లీ డిపార్ట్ మెంట్ ఆఫ్ డిజైన్ లో నాలుగు రోజుల పాటు జరిగిన బూట్ కాంప్ లో ఎంపికైన 10 మంది ఈ ఫెస్టివల్ కు భారత ప్రతినిధులుగా హాజరయ్యారు. అంతరిక్షం, టెక్నాలజీ, ఆరోగ్యం, విద్యుత్, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం లో సవాళ్ళకు పరిష్కారాలు కనుగొనే ఐదేసి బృందాల పనితీరును ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చూశారు.

**2019:** ఏడు రోజుల పరిశోధన సంబంధ కార్యక్రమం కోసం 25 మంది విద్యార్థులు, ఐదుగురు ఉపాధ్యాయులతో కూడిన భారత ప్రతినిధి బృందం రష్యాలోని సోచిలో ఉన్న సిరియస్ సెంటర్ కి వెళ్లింది. రిమోట్ సెన్సింగ్, జీవ, జన్యు పరిశోధన, నిరంతర విద్యుత్, డేటా విశ్లేషణ, డ్రోన్లు, రోబోటిక్స్ మీద 2019 డిసెంబర్ లో కొత్త ఆవిష్కరణలు ప్రదర్శించాయి.

**2020:** భారతదేశపు ఆత్మ నిర్భర్ భారత్, రష్యా వారి బిగ్ ఛాలెంజ్ నుంచి స్ఫూర్తిని అందిపుచ్చుకుంటూ ఎఐఎం, సిరియస్ కలిసి పాఠశాలల విద్యార్థులకు ప్రపంచపు మొట్టమొదటి "భారత్-రష్యా ద్వైపాక్షిక యువ నవకల్పన కార్యక్రమం" రూపొందించారు. నవంబర్ 7-21 మధ్య జరిగిన రెండు వారాల ఉమ్మడి కార్యక్రమంలో 48 మంది విద్యార్థులు, 16 మంది విద్యానిపుణులు, గురువులు పాల్గొని ఎనిమిది ఉత్పత్తులు, మొబైల్ యాప్స్ తయారు చేసి కోవిడ్ అనంతర ప్రపంచ సవాళ్ళకు జవాబిచ్చారు. 2019 ఎటిఎల్ మారథాన్ లోని టాప్ 150 జట్ల నుంచి నుంచి ఉత్తమ భారత విద్యార్థులను, ఎటిఎల్ ఇన్ చార్జ్ లను ఎంపిక చేశారు. ■

# సైన్స్ సేతు:
# అభివృద్ధిని నడిపించే కొత్త ఆవిష్కరణ

**స్వయం సమృద్ధం కావటానికి భారత్ వ్యవసాయం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో సహా వివిధ రంగాలను సైన్స్ ద్వారా అనుసంధానం చేస్తూ వాటికొక సరికొత్త, విభిన్నమైన దృక్పథాన్నిస్తుంది.**







ప్రతి రంగానికీ కొత్త ఆవిష్కరణ కీలకం. భారతదేశం తన సంప్రదాయ పద్ధతుల నుంచి మారిపోతోంది. దేశం ఆర్థికంగా ఒక బలమైన శక్తిగా మారటానికి నవకల్పనలను ప్రోత్సహించాల్సిన అవసరముందని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. అందుకే స్కూళ్ళు, కాలేజీల దశలోనే విద్యార్థుల ఆలోచనా విధానాన్ని నవకల్పనల దిశగా నడిపేందుకు చురుగ్గా ప్రయత్నిస్తోంది. 2020 అక్టోబర్ 16న ఐక్యరాజ్యసమితి వారి ఆహార, వ్యవసాయ సంస్థ 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాలే ధాన్యపు పౌష్టిక విలువలు పెంచుతాయన్నారు. అలాంటి మెరుగుదలలో సైన్స్ చాలా కీలకపాత్ర పోషించింది.

కళాశాలల్లో బోధించటంలో భారత శాస్త్రవేత్తలు చురుగ్గా మమేకం కావాలని 2014లో ప్రధాని పిలుపునిచ్చిన తరువాత సైన్స్ సేతు కార్యక్రమం ప్రారంభమైంది. దీనికి ప్రతిస్పందనగా పూణెలోని నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యునాలజీ ఒక సవివరమైన కార్యక్రమాన్ని సిద్ధం చేసింది. డిగ్రీ స్థాయి కాలేజీలతో అనుసంధానం కావటానికి అనుసరించాల్సిన సూత్రాలను, దాని పరిధి, ఆచరణ విధానం రూపొందించింది. ఈ క్రమంలో ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని అనేక కళాశాలలతో సమాలోచనలు జరిపింది. ఈ కార్యక్రమానికి సైన్స్ సేతు అని పేరు పెట్టారు. ఇప్పటిదాకా ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన 10 కాలేజీలు ఇందులో భాగస్వాములు కావటానికి అంగీకరించాయి.

ఉన్నత విద్యలో బోధనావనరుల కొరత నుంచి ఈ ఆలోచన పుట్టింది. వైవిధ్యంతో కూడిన అనేక విద్యా విభాగాలకు సంబంధించిన వందలాది జాతీయ పరిశోధనా సంస్థలు భారత్ లో ఉన్నాయి. అత్యుత్తమ పాండిత్యం ఉన్న వేలాది మంది శాస్త్రవేత్తలు ఇందులో ఉన్నారు. ఈ జాతీయ పరిశోధనా సంస్థలకు ప్రీ-పిహెచ్ డి స్థాయిలో బోధనకు సంబంధించి నామమాత్రపు పాత్ర ఉండగా డిగ్రీ స్థాయి కాలేజీలతో ఎలాంటి సంబంధమూ ఉండదు.

ప్రతిభావంతమైన యువ మేధస్సును ప్రోత్సహించాలన్న జాతీయ లక్ష్యానికి తోడ్పాటు అందిస్తూ, శాస్త్ర సాంకేతిక రంగాన్ని ఒక కెరీర్

### మరింత పుష్టికర భారతీయ భోజనం



ఆహార, వ్యవసాయ సంస్థ 75వ వార్షిక వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆహార పౌష్టికతలో నవకల్పనలకు అధిక ప్రాధాన్యమిచ్చారు. భారతదేశంలో వరి, గోధుమ సహా వివిధ పంటలకు సంబంధించి 17 కొత్త వంగడాలు రైతులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. సాధారణంగా వాడే వంగడాలలో పోషకాహార విలువలు చాలా తక్కువగా ఉంటాయని, ఈ మెరుగైన వంగడాల రూపకల్పనతో అలాంటి లోపాలు తొలగించి అధిక పోషకాలు ఉండేలా చూశారని చెప్పారు. అలాంటి వంగడాల రూపకల్పనకు కొన్నేళ్ళుగా భారత్ లో విశేష కృషి జరిగిందన్నారు.

మాంసకృత్తులు, ఇనుము, జింక్ లాంటి పుష్టికరమైన పదార్థాలున్న కొత్త పంటలను దేశంలో ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ముడి తృణ ధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి పంటల ఉత్పత్తి పెరిగిందని, ప్రజలు కూడా తమ ఆహారంలో వీటిని చేరుస్తున్నారని గుర్తు చేశారు. 2023 ను తృణధాన్యాల సంవత్సరంగా ప్రకటించాలని కూడా భారత దేశం ప్రతిపాదించిందన్నారు.


అవకాశంగా ఎంచుకోవటానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పరిశోధన ప్రాముఖ్యత ఏంటి

వ్యవసాయ పరిశోధనారంగంలో సాగిన అనేక నవకల్పనలు, ప్రయత్నాలు ప్రపంచ వ్యాప్తంగాను, మరీ ముఖ్యంగా భారతదేశం లోను హరిత విప్లవానికి దారితీశాయి. దీనివలన కోట్లాది మంది ఆకలి చావుల బారిన పడకుండా కాపాడటంతోబాటు అనేకమంది పేదరికం నుంచి బయటపడటం సాధ్యమైంది. కానీ ఆకలిని పూర్తిగా జయించి పౌష్టికాహార లోపాన్ని

# ఆత్మ నిర్భర్ భారత్ కోసం సైన్స్-సమాజం–సేతు

ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్య సాధన కోసం పరిష్కారం దిశలో సైన్స్ అండ్ టెక్నాలజీ తగిన పాత్ర పోషించాల్సి ఉంది. క్రింది స్థాయిలో పరిష్కారాలు కనబడని సమస్యలు గుర్తించి పైనుంచి వాటికి పరిష్కారం కనుక్కోవాలి. మెరుగైన, నాణ్యమైన జీవితాన్నివ్వటానికి స్థానిక సంస్థలను, సేవలను ప్రోత్సహించాలి. ఇప్పటిదాకా చేరుకోలేకపోయిన వారిని చేరుకోవటం ద్వారా ఆత్మ నిర్భర్ భారత్ సాధన కోసం సైన్స్-సమాజం-సేతు ఆవిష్కరించారు. సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞానం, నైపుణ్యం, వనరులు సమర్థంగా సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం ఆత్మ నిర్భర్ భారత్ కు మూల స్తంభాలైన సామాజిక మౌలిక వసతులను, సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే వ్యవస్థను పటిష్ట పరుస్తుంది.




### ఆత్మ నిర్భర్ భారత్ కోసం సైన్స్ - సమాజం – సేతు లక్ష్యాలు

- ఎన్.జి.ఒ లు, సిబిఒ ల, స్థానిక సంఘాల శాస్త్ర సాంకేతిక సామర్థ్యం పెంచటం
- సామాజికంగా అవసరమైన పరిశోధన, అభివృద్ధి ద్వారా నవకల్పనలకు శ్రీకారం చుట్టి, ఎన్.జి.ఒ ల శాస్త్ర సాంకేతికత పెంచి పెద్ద ఎత్తున అందరికీ అవసరమైన టెక్నాలజీలను అందించగలిగేలా మేధో సంస్థలకు అవగాహన కల్పించటం.
- కొత్త ఆలోచనలను, భాగస్వాములను గుర్తించి, స్థానిక సాంకేతిక పరిజ్ఞానాల దిశగా సమర్థవంతంగా అందుబాటులోకి తెచ్చేలా 'సీడ్' కార్యక్రమాలు రూపొందించటం
- క్షేత్ర స్థాయి నవకల్పన కేంద్రాలు రూపుదిద్ది గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పురోగతికి ఆచరణ యోగ్యమైన వ్యాపార నమూనాలు తయారు చేయటం

తొలగించాలన్న అంతర్జాతీయ ఎంజెండా ఇంకా సుదూరంగానే ఉండిపోయింది.

పౌష్టికాహార లోపం దాదాపు 200 కోట్లమందిని వెంటాడుతోంది. పిల్లల్లో 45% మరణాలకు కూడా కారణమైంది. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో కూడా ఈ అంశం ఉంది. పిల్లలు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవటం మెరుగుపడటానికి భారతదేశం పోషణ్ అభియాన్ ను ప్రారంభించింది.

## మార్పు ఎలా మొదలైంది

భారతదేశంలో పోషకాహార లోపం మీద జరిగే పోరుకు ప్రధానంగా చిన్న వయసులో గర్భం దాల్చటం, త్రాగునీరు అందుబాటులో లేకపోవటం, అపరిశుభ్రత అనేవి సవాళ్ళుగా తయారయ్యాయి. వీటన్నిటి మధ్య ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా తన అనుభవాన్ని జోడించి 2014 నుంచి దేశంలో పోషకాహార లోపం మీద యుద్ధం ప్రకటించారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టింది. 11 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, పౌష్టికాహారానికి ప్రాధాన్యమివ్వటం, అందరికీ కుళాయిల ద్వారా నీరు, రూపాయికే శానిటరీ నాప్కిన్ ఇవ్వటం మొదలుపెట్టింది. ఇప్పుడు మేలురకం వంగడాల మీద కూడా దృష్టిపెట్టింది. పోషక విలువలున్న వంగడాలతో ధాన్యం పోషక విలువలు పెంచింది. 2014 కు ముందు రైతులకు ఈ విధమైన విత్తనాలు కేవలం ఒక రకం మాత్రమే అందుబాటులోకి రాగా ఇప్పుడు 70 రకాల పోషకవిలువలున్న వంగడాలు అందుబాటులో ఉన్నాయి.

## ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలు

- అనేక సంవత్సరాలుగా ఆహార, వ్యవసాయ సంస్థ భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచటంలోను, ఆకలిని పారద్రోలటంలోను, పోషకాలు పెంచటంలోను కీలకపాత్ర పోషించింది.
- ఆహార, వ్యవసాయ సంస్థ వారి ప్రపంచ ఆహార కార్యక్రమం ఈ ఏడాది నోబెల్ బహుమతి అందుకోవటం కూడా ఒక ప్రధాన విజయం. ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రారంభించినప్పుడు ఆహార, వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ గా పనిచేసింది డాక్టర్ బినయ్ రంజన్ సేన్ అనే విషయం మనందరికీ తెలుసు.
- భారత్ అంతర్జాతీయ యోగా దినోత్సవం పాటించాలని ప్రతిపాదించినప్పుడు ఎంతమాత్రము పెట్టుబడి అవసరం లేని విధంగా అన్ని దేశాల ప్రజల సంపూర్ణ క్షేమం కోరుకుంది.
- గతకొద్ది నెలల కరోనా సంక్షోభంలో భారత్ దాదాపు 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందజేసింది.
- 2014 వరకు ఆహారభద్రత చట్టం కేవలం 11 రాష్ట్రాలలో మాత్రమే అమలులో ఉండగా 2014 తరువాత దేశవ్యాప్తంగా సమర్థంగా అందుబాటులోకి వచ్చింది. ■

## హిమాలయాల్లో పెరిగే స్వదేశీ ఇంగువను ఆస్వాదించండి



భారత్ లో ఎక్కువ ధర పలికే సుగంధ ద్రవ్యాలలో ఇంగువ ఒకటి. ఏటా భారతదేశం దాదాపు 10 కోట్ల డాలర్లు వెచ్చించి 1200 టన్నుల ముడి ఇంగువను ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఉజ్బెకిస్తాన్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. కానీ ఇప్పుడు పాలంపూర్ లో సిఎస్ఐఆర్ కు చెందిన ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీ వారి ప్రయోగశాల కృషితో వ్యవసాయ విధానాలలో చరిత్రాత్మక మార్పు రాబోతోంది. హిమాచల్ ప్రదేశ్ లోని మారుమూల లాహౌల్ లోయలోని రైతులు ఇంగువ సాగు చేపట్టి శీతల ఎడారి లాంటి చోట ఉన్న వృధా భూముల్ని వాడకంలోకి తెచ్చారు. సిఎస్ఐఆర్ – ఐ.హెచ్.బి.టి ఇంగువ విత్తనాలు తెప్పించి వాటి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశాయి. నాటువేసే పరికరాలు అందుబాటులో లేకపోవటం సమస్యగా ఉంది.

### భారత్- ఆహార, వ్యవసాయ సంస్థ

ఆకలిని పారద్రోలి పోషకాహార స్థితిని, ఆహార భద్రతను మెరుగుపరచే కృషిలో ముందుండే ఐక్యరాజ్యసమితి వారి ఎఫ్ఎఒ 1945 అక్టోబర్ లో ఏర్పాటైంది. దానితో భారత్ కు ప్రత్యేక అనుబంధం ఉంది. భారత దౌత్యాధికారి బినయ్ రంజన్ సేన్ 1956 నవంబర్-1967 డిసెంబర్ మధ్య దాని డైరెక్టర్ జనరల్ గా ఉన్నారు. 2020 అక్టోబర్ 16న ఎఫ్ఎఒ 75 ఏళ్ల వేడుకలలో భాగంగా ప్రధాని ఆయన స్మారక నాణెం విడుదల చేసి 130 కోట్ల భారతీయులకు ఎఫ్ఎఒ ఇచ్చిన సేవాస్ఫూర్తిని గౌరవించారు.



# కాంతి, ధ్వని అంశాల్లో అసాధారణ మేధావి

**భారతీయ శాస్త్ర విజ్ఞాన రంగ చరిత్రలో 1930 సంవత్సరానికి ప్రత్యేకత వుంది. భౌతికశాస్త్రంలో విశేష ప్రతిభ చూపినందుకుగాను నోబెల్ చరిత్రలోనే మొదటిసారిగా ఆ సంవత్సరం భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ కు ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి దక్కింది.**

**జననం: నవంబర్ 7, 1888, మరణం: నవంబర్ 21, 1970**

తిరుచిరాపల్లిలోని సామాన్య కుటుంబంలో సి.వి. రామన్ జన్మించారు. అత్యంత ప్రతిభావంతుడైన రామన్ 11 సంవత్సరాల వయస్సు వచ్చేసరికే మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 16 సంవత్సరాల వయస్సు రాకముందే భౌతికశాస్త్రంలో పట్టభద్రులవ్వడమే కాకుండా స్వర్ణ పతక గ్రహీతగా నిలిచారు.

టీనేజీలో వుండగానే కాంతి విక్షేపం (డిఫ్రాక్షన్ ఆఫ్ లైట్) అనే అంశంపై రామన్ రాసిన శాస్త్ర విజ్ఞాన పత్రం బ్రిటన్ దేశానికి చెందిన 'ఫిలాసఫికల్ మ్యాగజైన్' లో 1906లో ప్రచురితమైంది. ఆ తర్వాత ఆయన ద్రవాల తల తన్యత (సర్ఫేస్ టెన్షన్) అనే అంశంపై రాసిన శాస్త్ర విజ్ఞానపత్రం నాటి ప్రముఖ శాస్త్రవేత్త రేలేను ఆకట్టుకుంది. రామన్ ప్రతిభను ప్రశంసిస్తూ ఆయన ''ప్రొఫెసర్'' అని పిలవడం జరిగింది.

**పారదర్శకంగా వుండే రసాయన సమ్మేళన నమూనా నుంచి కాంతి పుంజం ప్రయాణించినప్పుడు కాంతిపుంజంలోని ఒక చిన్న భాగం పక్కకు వైదొలుగుతుంది. ఇలా వైదొలిగిన ఈ చిన్న భాగమైన కాంతి తరంగదైర్ఘ్యం... పూర్వపు కాంతి తరంగ దైర్ఘ్యంలాగా కాకుండా వేరే తరంగదైర్ఘ్యం కలిగి వుంటుంది. దీన్నే రామన్ ప్రభావం అంటారు.**

ఇండియన్ ఫైనాన్స్ సర్వీస్ కు సంబంధించిన పరీక్షల్లో ప్రథమస్థానంలో నిలిచిన రామన్ 1907లో అసిస్టెంట్ అకౌంటెంట్ జనరల్ ఉద్యోగంలో చేరారు. ఆ విధంగా కెరీర్ లో మార్పు రావడం, దేశంలో పరిశోధనకు సంబంధించిన సదుపాయాలు అరకొరగా వుండడంతో రామన్ అసంతృప్తిగా వుండేవారు. సమయం దొరికితే చాలు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ సంస్థలో పరిశోధనలు చేసేవారు. ఆయన 1917లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా విశ్వవిద్యాలయ ఆచార్యులుగా నూతన బాధ్యతలు చేపట్టారు.

1921లో ఇంగ్లాండులో జరిగిన శాస్త్రవిజ్ఞాన సమావేశానికి హాజరయ్యేనాటికి సి.వి. రామన్ ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. అక్కడ నుంచి తిరిగి వస్తున్న సమయంలో ఆయన తన మొదటి అద్భుత ఆవిష్కరణ చేశారు. సముద్ర నీరు నీలి రంగులో వుండడానికిగల కారణాన్ని ఆయన తన ఆవిష్కరణలో వివరించారు. అంతకుముందు శాస్త్రవేత్త రేలే ప్రతిపాదించిన వివరణను రామన్ ఆవిష్కరణ పక్కన పెట్టేసింది. సి.వి.రామన్ కు 1930లో నోబెల్ బహుమతి దక్కింది. ఆయన పేరుతో ప్రసిద్ధమైన రామన్ ఎఫెక్ట్ (రామన్ ఫలితం) కారణంగానే ఆయనకు ఈ ప్రఖ్యాత బహుమతి లభించింది. ద్రవాలు, వాయువులు, ఘనాల కాంపోజిషన్ ను విశ్లేషణ చేయడానికిగాను రామన్ ఎఫెక్ట్ దోహదం చేసింది. 1998లో అమెరికా రసాయనాల సంస్థ రామన్ ఎఫెక్ట్ ను నేషనల్ హిస్టారిక్ కెమికల్ ల్యాండ్ మార్క్ గా గుర్తించింది. చంద్రుని మీద పరిశోధనలు చేసిన చంద్రయాన్-1 మిషన్.. జాబిల్లి ఉపరితలం మీద నీటిజాడలు కనుక్కోవడం మనకు తెలిసిందే. ఇందులో ప్రధాన పాత్ర పోషించిన అంశం రామన్ స్కాటరింగ్.

సంగీత ధ్వనులకు సంబంధించిన భౌతికశాస్త్ర అంశాలపై రామన్ విశేషమైన పరిశోధనలు చేశారు. వాయులీన వాద్యంతోపాటు, పలు సంగీత వాద్యాల ధ్వని సంబంధిత అంశాలను ఆయన అధ్యయనం చేశారు. ఆయనకు 1954లో ప్రతిష్ఠాత్మక భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేశారు. 1928, ఫిబ్రవరి 28లో రామన్ ఎఫెక్ట్ ను కనుగొనడం జరిగింది. కాబట్టి ఆ సందర్భాన్ని పురస్కరించుకొని మన దేశంలో ప్రతి ఏడాది జాతీయ శాస్త్ర విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. ■

"నోబెల్ బహుమతి ప్రకటించినప్పుడు అది నాతోపాటు నా సహచరులు సాధించిన విజయంగా భావించాను. కింగ్ గుస్తావ్ చేతుల మీదుగా ఆ బహుమతిని అందుకుంటున్నప్పుడు ప్రతిభకు తగిన గౌరవం దక్కినట్టుగా భావించాను. నాలో ఎన్నెన్నో భావావేశాలు కలిగాయి. అయితే ఆ సమయంలో నన్ను నేను సంబాళించుకున్నాను.

**- సి.వి. రామన్.**"

# నూతన భారత నిర్మాణ మంత్రం
# ప్రభుత్వ అధికారం తక్కువ, పాలనకు ప్రాధాన్యం ఎక్కువ

భారతదేశ ఐక్య సాధనలో సర్దార్ పటేల్ ముఖ్యమైన పాత్ర పోషించారు. అందుకే ఆయనను సమైక్య భారత సాధకునిగా అందరూ ప్రస్తుతించారు. 2014 నుంచి ప్రతి ఏడాది ఆయన జయంతి రోజైన అక్టోబర్ 31ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.




సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భారతదేశ హోం మంత్రిగా మాత్రమే గుర్తింపు పొందలేదు. ఆయన సమైక్య భారత సాధకునిగా అందరి చేతా ప్రశంసలు పొందారు. సర్దార్ పటేల్ 145వ జయంతి సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఒక మంత్రోపదేశం చేశారు. గవర్నెన్స్ ఇండియా @ 100 పేరు మీద ఈ మంత్రం తయారయిందని ఆయన అన్నారు. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి వందేళ్లయ్యే సందర్భంలో తక్కువ ప్రభుత్వ యంత్రాంగంతో అత్యధిక పాలన సాధించాలనేది ఆ మంత్ర ఉద్దేశ్యం.

భారతదేశ సివిల్ సర్వీస్ సాధించి శిక్షణ పొందుతున్నవారిని ఉద్దేశించి ఈ ఏడాది అక్టోబర్ 31న మాట్లాడిన ప్రధాని దేశ ప్రజలకు సేవలందించే విషయంలో సర్దార్ పటేల్ చూపిన తాత్వికతను అనుసరించాలని శిక్షణ పొందుతున్నవారిని కోరారు. ప్రతి సివిల్ సర్వెంట్ కు సంబంధించి ఇది అత్యుత్తమమైన విధి అని ఆయన అన్నారు.

### ప్రధాని ప్రసంగం నుంచి ముఖ్యమైన అంశాలు

- 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' సాధనవైపుగా భారతదేశం ప్రయాణం చేస్తోంది. ఆత్మనిర్భర్ భారత్, నవీన భారత్ కోసం భారతదేశం కృషి చేస్తోంది.
- మానవ వనరుల శిక్షణకు సంబంధించి గతానికంటే భిన్నంగా ఆధునిక విధానాల ద్వారా శిక్షణ ఇచ్చే విధానంపై ప్రత్యేకంగా మాట్లాడారు.
- ఉన్నత స్థాయి నుంచి కిందకి ఆదేశాలు ఇచ్చే విధానం ద్వారా ప్రభుత్వ నిర్వహణ వుండదని ప్రధాని అన్నారు. ఏ ప్రజలకైతే సంక్షేమ పథకాలను తయారు చేస్తున్నామో వారిని కలుపుకొని పోవడం చాలా ముఖ్యం. ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్న అసలైన రథసారధులు ప్రజలే.
- సమానత్వం, అవకాశాలు కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి, బలమైన, సమర్థవంతమైన దేశ నిర్మాణం కోసం దేశంలోని 130 కోట్ల మంది కలిసికట్టుగా పని చేస్తున్నారు.
- స్వయం సమృద్ధి సాధించిన దేశం మాత్రమే ప్రగతి సాధిస్తుంది. అంతేకాదు, భద్రతను కలిగివుంటుంది. రక్షణ రంగంతో సహా పలు రంగాల్లో స్వయంసమృద్ధి సాధించడానికిగాను భారతదేశం ముందడుగు వేస్తోంది.
- భారతదేశం ఐకమత్యంగా వుండడం కొంత మందికి కంటకంగా మారింది. వారు భారతదేశ వైవిధ్యాన్ని బలహీనం చేయడానికి చూస్తున్నారు. అలాంటి దుష్ట శక్తుల విషయంలో మనం జాగ్రత్తగా వుండాలి.
- భారతదేశ సరిహద్దుల్లో మనం వందలాది కిలోమీటర్ల మేర రహదారులను, డజన్ల కొద్దీ వంతెనలను, సొరంగాలను నిర్మిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని, ఐకమత్యాన్ని కాపాడుకోవడానికి దేశం సర్వసిద్ధంగా వుంది.
- ఇప్పుడు కశ్మీర్ నూతన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. తన అభివృద్ధికి అడ్డంగా వున్నవాటిని తొలగించుకొని కశ్మీర్ అభివృద్ధి సాధిస్తోంది. ఐకమత్యం విషయంలో భారతదేశం నూతన కోణాలను ఆవిష్కరిస్తోంది.
- మానవత్వానికి సంబంధించి శాంతి, సౌభ్రాతృత్వాలు, పరస్పర గౌరవం అనేవి అసలైన అంశాలు. ఉగ్రవాదం తద్వారా కలిగే

అహింస అనే వాటినుంచి సంక్షేమాన్ని సాధించడం సాధ్యం కాదు.

- పుల్వామా దాడిని భారతదేశం ఎన్నటికీ మరిచిపోదు. ఈ దాడికి సంబంధించి వెలువడిన ప్రకటనల్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు. దీనికి సంబంధించి పొరుగుదేశం పార్లమెంటులో చేసిన ప్రకటనలే వాస్తవాన్ని బైటకు తెస్తున్నాయి. తెలిసో తెలియకనో, స్వార్థం కోసమో జాతివిద్రోహశక్తులకు అనుగుణంగా పని చేయడంవల్ల మీరు దేశ ప్రయోజనాల కోసం గానీ, పార్టీ ప్రయోజనాల కోసం కృషి చేయలేరు.

### ఏకతా విగ్రహం చుట్టూ నూతన అభివృద్ధి కార్యక్రమాలు

**ఆరోగ్యవనం:** 380 జాతులకు సంబంధించిన 5 లక్షల మొక్కలను 17 ఎకరాల స్థలంలో నాటడం జరిగింది

**ఆరోగ్య కుటీర్:** ఇందులో శాంతిగిరి వెల్ నెస్ సెంటర్ పేరు మీద సంప్రదాయ చికిత్సా సౌకర్య ఏర్పాటు. దీని ద్వారా ఆయుర్వేద, సిద్ధ, యోగ, పంచకర్మ వైద్య చికిత్సలను అందిస్తున్నారు.

**ఏక్ తా మాల్:** దేశవ్యాప్తంగా వున్న విభిన్నమైన చేతివృత్తుల కళాకృత్తులను, సంప్రదాయ వస్తువులను ఇక్కడ ప్రదర్శించడం జరుగుతోంది. ఇది 35 వేల చదరపు అడుగుల్లో నిర్మించారు.

**చిన్నారుల పోషణ కోసం పార్క్:** చిన్నారుల కోసం ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సాంకేతికత ఆధారంగా పని చేసే పోషణ పార్క్. దీన్ని 35 వేల చదరపు అడుగుల స్థలంలో నిర్మించారు.

**జంగిల్ సఫారీ :** ఉన్నతస్థాయి జూలాజికల్ పార్క్. ఇది 375 ఎకరాల్లో విస్తరించి వుంది. 29 నుంచి 180 మీటర్ల స్థాయిల్లో ఎత్తు పల్లాలను కలిగి వుంది.ఇందులో 1,100 పక్షి, జంతు జాతులు నివాసముంటున్నాయి. ఐదు లక్షల మొక్కలకు నిలయం.

**ఐక్యతా వెలుగుల తోట:** 3.61 ఎకరాల్లో విస్తరించిన ప్రత్యేకమైన థీమ్ పార్క్ . పలు ఆకర్షణీయమైన నిర్మాణాలు, ఆకారాలు, దృశ్యపరమైన విశేషాలు ఇందులో వున్నాయి.

**కాక్టస్ గార్డెన్:** 17 దేశాల నుంచి తెచ్చిన జాతీయ అంతర్జాతీయ మొక్క జాతులు 450 దాకా ఇందులో వున్నాయి. ఆకర్షణీయంగా నిర్మించిన బృహత్తర గ్రీన్ హౌస్ నిర్మాణమిది. ఇందులో 6 లక్షల మొక్కలు వున్నాయి. వీటిలో 1.9 లక్షలు కాక్టస్ (జెముడు) మొక్కలు. ఇది 25 ఎకరాల్లో విస్తరించి వుంది.

**సీ-ప్లేన్ సర్వీస్:** అహమ్మదాబాద్ లోని సబర్మతి నదీ తీరప్రాంతాన్ని కెవాడియాలోని ఏకతా విగ్రహాన్ని కలుపుతూ ఈ సేవను అందిస్తున్నారు. సీ ప్లేన్స్ అనేవి అటు సముద్రంలోను, ఇటు నేల మీద రెండింటిపైనా పని చేస్తాయి. నీటి మీద నుంచి టేకాఫ్ చేయడం నేలభాగం లేని చోట వీటిని ల్యాండ్ చేయడం జరుగుతుంది. ■

నేషనల్ ఇంటిగ్రేషన్ డే సందర్భంగా ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగం వినడానికి ఈ క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

ప్రధాన మంత్రి ఐఎస్ అధికారులతో జరిపిన సంభాషణ వినడానికి ఈ క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

# బృహత్తర సవాళ్ల వార్షిక సమావేశం 2020





ప్రధాన మంత్రి పూర్తి ప్రసంగం వినడానికి ఈ క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి.

విజ్ఞాన శాస్త్రం, ఆవిష్కరణ అనేవి మానవజీవితంలోని అన్ని అంశాలను తడిమాయి. ఈ కొవిడ్-19 మహమ్మారి సమయంలో ఇవి మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. బృహత్తర సవాళ్లు 2020 సమావేశంలో మాట్లాడిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ.. విజ్ఞాన శాస్త్రం, ఆవిష్కరణ రంగాల్లో పెట్టుబడులనేవి మన భవిష్యత్తును నిర్మిస్తాయని స్పష్టం చేశారు. వాస్తవంగా ఈ సమావేశం భౌతికరూపంలో మన దేశంలో నిర్వహించాల్సి వుంది. అయితే కరోనా మహమ్మారి కారణంగా దీన్ని వర్చువల్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని వర్చువల్ సమావేశమనేది సాంకేతికరంగ గొప్పదనాన్ని తెలియజేస్తోందని... మహమ్మారి కూడా మనల్ని విడగొట్టలేకపోయిందని అన్నారు. షెడ్యూల్ ప్రకారమే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇది మన శక్తియుక్తులకు, వినూత్న ఆలోచనలకు నిదర్శనమని ఆయన అన్నారు.

### బృహత్తర సవాళ్ల వార్షిక సమావేశం 2020 అంటే ఏంటి?

ఈ వార్షిక సమావేశం అక్టోబర్ 19, 21 తేదీల మధ్యన నిర్వహించారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా నలభై దేశాలకు చెందిన 1, 600 మంది విధాన నిర్ణేతలు, శాస్త్ర సాంకేతిక సలహాదారులు పాల్గొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడంకోసం దృఢమైన భాగస్వామ్యాలు అవసరమని అన్నారు. కోవిడ్ -19 నేపథ్యంలో దానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రపంచానికి సహాయంగా నిలుస్తున్న ఇండియా అనే అంశం మీదా ఈ సమావేశం ప్రత్యేక దృష్టి పెట్టింది.

# సౌర శక్తి

# చరిత్ర పునరావృతం



**శిలాజ ఇంధనాల మీద అత్యధికంగా ఆధారపడడంవల్ల మానవుల ఏకైక నివాసమైన భూమి ప్రమాదంలో పడింది. దాంతో అందరమూ మరోసారి సూర్యునివైపు చూస్తున్నాం. భూమికి సంబంధించి సూర్యుడు మొదటి, అత్యున్నతమైన శక్తి వనరు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హరిత ఇంధనానికి, లేదా పునః వినియోగ ఇంధనానికి ప్రాధాన్యత ఏర్పడుతోంది. తక్కువ వ్యయంతో పునౌ వినియోగ ఇంధనశక్తిని పొందడానికిగాను ప్రపంచదేశాలు తగిన పరిశోధనలు, ఆవిష్కరణలు చేయాలి. అవి మరింత నమ్మకమైనవిగాను, అందుబాటులో వుంటూ గ్రిడ్లకు అనుసంధానం చేయదగ్గవిగా వుండాలి.**

పురాతన కాలం నుంచి భారతదేశంలో ప్రకృతిని మాతృమూర్తిలా భావించి ఆరాధిస్తున్నాం. మానవాళి ప్రకృతిలో భాగమని అనుకున్నాం. మానవాళి ప్రకృతికంటే గొప్పదని ఏనాడూ అనుకోలేదు. ప్రకృతిపట్ల భారతీయుల దృక్పథం ఈ అధర్వవేద సూక్తంలో చూడవచ్చు. ''మాతా భూమిః పుత్రోహం పృథ్వియాహ్'' అని అధర్వవేదం చాటుతుంది. అంటే ఈ ధరణి మన మాత, మనం భూమి పుత్రులం అనేది ఈ సూక్త సారాంశం.

భారతీయ సంప్రదాయంలో అన్ని శక్తివనరులకు మూలం సూర్యభగవానుడు. సౌర విద్యుత్ అనేది విద్యుత్ రంగంలో ఈ ప్రపంచానికి స్వయంసమృద్ధిని కలిగిస్తుంది. అంతేకాదు అది పర్యావరణ హితమైంది. దాంతో ఇప్పుడు ప్రపంచమంతా సూర్యశక్తివైపు చూస్తోంది. ఈ దిశగా భారతదేశం, ఫ్రాన్స్ కలిసి అడుగులు వేసి 2015లో అంతర్జాతీయ సౌర వేదికను (ఐఎస్ ఏ) ప్రారంభించడం జరిగింది. ఈ కృషి కారణంగా సౌరశక్తిని అతి తక్కువ ధరకు, నమ్మకంగాను, సులువుగాను ఉత్పత్తి చేసుకొని దాన్ని గ్రిడ్లకు అనుసంధానించవచ్చు.

ఆ సందర్భంగా మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ దేశాలు తమ తమ దేశాల్లో సంప్రదాయక ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకోవచ్చుని, అంతే కాదు పునర్ వినియోగ ఇంధన శక్తికి సంబంధించి నూతన వనరులను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఇది ప్రపంచ ప్రజల బాధ్యత. అందరమూ కలిసి సరైన ఉమ్మడి భవిష్యత్తు కలిగి వుండాలంటే ఈ బాధ్యత ముఖ్యమని, మన ఆవిష్కరణలు అనేవి ప్రజలకు ఉపయోగపడేలా వుండాలని, అవి మార్కెట్ ప్రోత్సాహకాల కోసం, మేధోపరమైన ఆస్తిగానో వుండకూడదని 2015లో ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో 2.8 శాతం విద్యుత్... సౌరశక్తినుంచి వస్తోంది. ఇదే విధమైన దూకుడు కొనసాగితే 2030 నాటికి విద్యుత్తుకు సంబంధించి ఇది ముఖ్యమైన వనరుగా మారుతుంది.

**ఐఎస్ఎ అధ్యక్షురాలిగా మరోసారి ఎన్నికైన భారతదేశం**

రెండోసారి కూడా ఐఎస్ఎ అధ్యక్షత భారతదేశాన్ని వరించింది. ఈ పదవిలో రెండు సంవత్సరాలు వుంటుంది. ఐఎస్ఎ సహ అధ్యక్షురాలిగా ఫ్రాన్స్ దేశం తిరిగి ఎన్నికైంది. అక్టోబర్ 14న

> “ప్రకృతి అనేది మానవ జాతి మనుగడ కోసం కాదనీ, ప్రకృతి లేనిదే మానవజాతి లేదనీ లేదు అనే విషయాన్ని మేం ఎప్పటినుంచో నమ్ముతూ వచ్చాం. ప్రకృతి లేకపోతే మనం లేము. ప్రకృతి అనేది మన మనుగడకు దోహదం చేస్తుంది. అంతే తప్ప దాన్ని మనం దోచుకోకూడదు. ప్రకృతి అనేది సమతుల్యతతో వుంటే ప్రపంచం సంతులనంగా (బ్యాలెన్స్) వుంటుంది.”

**- ప్రధాని నరేంద్ర మోదీ, నవంబర్ 30, 2015, కాప్ -21 పారిస్ సమావేశం, ఇండియా పెవిలియన్ లో చేసిన ప్రసంగం నుంచి.**



వర్చువల్ గా జరిగిన సమావేశంలో 53 సభ్య దేశాలు, ఒప్పందం పై సంతకం చేసిన సభ్యులుగా చేరే అవకాశాలున్న ఐదు దేశాలూ పాల్గొన్నాయి.

### 40 దేశాలతో మొదలైన ప్రస్థానం 68 దేశాలకు విస్తరణ.. మరిన్ని దేశాలకు విస్తరించే దిశగా అడుగులు

ఐఎస్ఎ కుసంబంధించిన మొదటి సమావేశం 2018 అక్టోబర్ లో జరిగింది. అందులో 40 సభ్యదేశాలు పాల్గొన్నాయి. ఆ సందర్భంగా మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ అంతర్జాతీయ సౌర వేదిక బలోపేతం గురించి వివరించారు. సౌర శక్తి అందుబాటు అనేది కాప్రికార్న్ ఉష్ణమండలంలోని 100 , 125 దేశాలకే కాకుండా ప్రపంచ దేశాలన్నిటికీ లబ్ధి చేకూర్చాలని అన్నారు. ప్రస్తుతం ఐఎస్ ఏ లో 68 సభ్య దేశాలున్నాయి. మరో 20 దేశాలు సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా వున్నాయి.

### శిలాజేతర ఇంధనాన్నించి 175 గిగావాట్ల విద్యుత్ శక్తి

2030 నాటికి దేశంలో శిలాజేతర ఇంధన వనరుల ద్వారా 40 శాతం విద్యుత్తును ఉత్పత్తి చేయాలని భారతదేశం లక్ష్యంగా పెట్టుకుంది. గత నాలుగేళ్లలో భారతదేశం తన పు పునః వినియోగ ఇంధన శక్తి సామర్థ్యాన్ని రెండింతలు చేసింది. అంటే 72 గిగావాట్లకు పెంచింది. దేశంలో సౌర విద్యుత్తు సామర్థ్యం తొమ్మిది రెట్లు పెరిగింది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్తులో హైడ్రేతర పునః వినియోగ శక్తినుంచి వచ్చే విద్యుత్తు 20 శాతముంది. 2022 నాటికి 175 గిగావాట్ల లక్ష్యాన్ని చేరుకోవడానికిగాను భారతదేశం త్వరితగతిన అడుగులు వేస్తోంది. ■

## ఐఎస్ఎ అంటే ఏంటి?

భౌగోళికంగా చూసినప్పుడు పూర్తిగాగానీ, పాక్షికంగాగానీ క్యాన్సర్, కాప్రికార్న్ ఉష్ణ మండలాల్లోవున్న దేశాల్లో సౌర శక్తి వనరులు సమృద్ధిగా వుంటాయి. ఈ దేశాల సభ్యత్వంతో ఏర్పడిందే అంతర్జాతీయ సౌర వేదిక ( ఐఎస్ఐ). దీన్ని 2015 నవంబర్ 30న ప్రధాని నరేంద్ర మోదీ నాటి ఫ్రాన్స్ ప్రధాని ఫ్రాంకోయిస్ హొలాండే కలిసి సంయుక్తంగా ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో ప్రారంభించారు. వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి నిర్వహించిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ 21వ సమావేశ నేపథ్యంలో దీన్ని ప్రారంభించారు. 2016 నవంబర్ 15న మర్రాకెచ్ (మొరాకో)లో నిర్వహించిన కాప్ 22 సమావేశంలో ఐఎస్ ఏ విధివిధానాల ఒప్పందంమీద సంతకాలు చేయడం జరిగింది.

**దార్శనికత కార్యాచరణ, లక్ష్యాలు:** కాప్రికార్న్, క్యాన్సర్ ఉష్ణమండలాల్లో విస్తరించిన దేశాలు సమృద్ధిగా సౌరశక్తి వనరులు కలిగి వున్నాయి. ఈ దేశాల్లో సహకారం పెంచడంకోసం పూర్తిస్థాయిలో వేదిక ఏర్పాటు చేయడంకోసం ఐఎస్ ఏ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇదే ఐఎస్ ఏ దార్శనికత,కార్యాచరణ. ఐఎస్ ఏ లో సభ్యత్వం కలిగిన దేశాల్లో సౌర శక్తి వినియోగాన్ని పెంచడంకోసం, ఈ విషయంలో అవి తమ ఉమ్మడి లక్ష్యాలను చేరుకోవడంకోసం ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలోని నిపుణులు, ద్వైపాక్షిక, బహుళపాక్షిక వ్యవస్థలు, కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు అందరూ కలిసి సముచితమైన సేవలందించాలని కోరడం జరిగింది. అంతే కాదు ఐఎస్ఎ దేశాలు ఈ లక్ష్యాన్ని చేరడం కోసం అవి భద్రమైన, సౌకర్యవంతమైన, అందుబాటు ధరలతో , సుస్థిరమైన, అందరికీ మేలు చేసే విధంగా కృషి చేయాలని నిర్ణయించారు. సభ్యదేశాలను ఒక తాటిమీదకు తీసుకొచ్చి అవి అంతర్జాతీయ సంస్థల ద్వారా సాయం తీసుకునేలా చూడడం ఐఎస్ఎ విధి. అంతేకాదు ప్రైవేట్ రంగంలోని సంస్థలతో మాట్లాడి వాటి ద్వారా గ్రామీణ, వికేంద్రీకరణ విధానాలు అమలయ్యేలా చూడాలి. అంతే కాదు సముచితమైన ఆర్థిక సాయం, ద్వీపాలు, గ్రామీణ ప్రాంతాల్లో మినీ గ్రిడ్ల ఏర్పాటు, డాబాల మీద సౌరవిద్యుత్ ఉత్పత్తి ఏర్పాట్లు, సౌర విద్యుత్ ద్వారా పని చేసే సాంకేతికతల తయారీకోసం కృషి చేయాలి.

### ఐఎస్ఎ ప్రారంభించిన కార్యక్రమాలు

- సౌర శక్తికి సంబంధించి వివిధ అంశాలను కలిగిన ఆరు కార్యక్రమాలు, రెండు ప్రాజెక్టులు తయారీ దశలో ఉన్నాయి.
- ఐఎస్ఎ సభ్యదేశాల్లో సౌరశక్తి సదుపాయాలను ఏర్పాటు చేయడంకోసం ఐదు బిలియన్ డాలర్ల నిధులను సమీకరించడం జరిగింది. ఆయా దేశాల్లో విద్యుత్ ఏర్పాట్లు, సాగు తాగునీటి సౌకర్యాలు, ఉత్పాదనకు సంబంధించి అవసరాలకోసం ఈ నిధులను వినియోగిస్తారు.
- మొత్తం మీద 22 దేశాల్లో 2,70,000 సోలార్ పంపులకు డిమాండ్ వున్నట్టు ఐఎస్ ఏ గుర్తించింది. 11 దేశాల్లో డాబాల మీద ఒక గిగావాట్ కంటే ఎక్కువగా విద్యుత్ ఉత్పత్తి, 9 దేశాల్లో 10 గిగావాట్లకంటే ఎక్కువగా సోలార్ మినీ గ్రిడ్ల నిర్వహణ అనేవి సంబంధిత కార్యక్రమాల కింద వున్నాయి.
- 2030 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల కంటే ఎక్కువగా నిధులను సమీకరించాలని ప్రణాళికను తయారు చేసుకోవడం జరిగింది.

# ప్రజలకు మరింత సాధికారత

**ఈ మధ్యనే కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాల కారణంగా జమ్ము, కశ్మీర్ లో స్థానిక స్వయం పాలనా సంస్థల ఏర్పాటనేది వాస్తవ రూపం దాల్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు బోనస్ ప్రకటన, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ద్వారా ఇథనాల్ సేకరణ నిర్ణయం మొదలైన వాటి కారణంగా మార్కెట్ లోకి లిక్విడిటీ పెరిగింది. తద్వారా ఆర్థికరంగం బలోపేతమైంది.**

**నిర్ణయం:** జమ్ము, కశ్మీర్ పంచాయితీరాజ్ చట్టం, 1989కి ఆమోదం. తద్వారా మూడంచెల స్థానిక స్వయం పాలనా సంస్థల ఏర్పాటు.

**ప్రయోజనాలు:** ఈ నిర్ణయం కారణంగా జమ్ము, కశ్మీర్ లోని గ్రామీణ ప్రాంతాల్లో మూడంచెల్లో ప్రజాస్వామ్యం అమల్లోకి వస్తుంది. దేశంలోని ఇతర ప్రాంతాల్లోలాగానే ఇక్కడి కేంద్రపాలిత ప్రాంతంలో ప్రజలు ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారు. జమ్ము, కశ్మీర్లోని మూడు స్థాయిల్లోనూ అంటే పంచాయితీ, బ్లాక్, జిల్లా స్థాయిల్లో ముందస్తు ఎన్నికలు జరుగుతాయి. 370 ఆర్టికల్ రద్దుకంటే ముందు జమ్ము, కశ్మీర్ లో ఈ మూడంచెల వ్యవస్థ వుండేది కాదు. దాంతో జమ్ము, కశ్మీర్ ప్రజలకు తమ స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశముండేది కాదు.

**నిర్ణయం:** 30 లక్షల మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూ. 3,737 కోట్ల బోనస్ ప్రతిపాదనకు ఆమోదం.

**ప్రయోజనాలు:** రైల్వేలు, పోస్టులు, రక్షణ, రక్షణ రంగం, ఇపిఎఫ్ఒ, ఇఎస్ఐసి మొదలైన రంగాల్లో పని చేస్తున్న 16.97 లక్షల మంది నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు ఉత్పాదకత ఆధారిత బోనస్ (పి.ఎల్.బి). ఇది రూ. 2, 791 కోట్లు. ఇక పి.ఎల్.బి తో సంబంధం లేకుండా 13. 70 లక్షల మంది నాన్ గెజిటెడ్ కేంద్ర ఉద్యోగులకు బోనస్. ఈ మొత్తం రూ. 946 కోట్లు. ఈ నిర్ణయం కారణంగా ప్రభుత్వానికి ప్రభుత్వానికి అయ్యే ఆర్థిక వ్యయం రూ. 3,737 కోట్లు. దీని ద్వారా దేశంలోని 30.67 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది.



**నిర్ణయం:** ప్రభుత్వ రంగ చమురు మార్కెట్ కంపెనీలు ఇథనాల్ సేకరించడానికి వీలుగా ఉపయోగపడే వ్యవస్థకు ఆమోదం

**ప్రయోజనాలు:** ఈ నిర్ణయం కారణంగా దేశంలోని చెరుకు రైతులు, ఇథనాల్ ఉత్పత్తిదారులు ప్రయోజనం పొందుతారు. చెరుకు నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ కొనుగోలుకోసం లీటరుకు రూ. 62.65 చెల్లిస్తారు. బి-హెవీ మొలాసిస్సుల నుంచి తయారు చేసే ఇథనాల్ ధరను లీటరకు రూ. 57.61 గా నిర్ణయించారు. సి-హెవీ మొలాసిస్సులకు సంబంధించి తయారు చేసే ఇథనాల్ ధరను లీటరుకు రూ. 45.69 గా నిర్ణయించారు. 2014లో చమురు కంపెనీలకు 38 కోట్ల లీటర్లను సరఫరా చేశారు. గత ఏడాది ఇది 195 కోట్ల లీటర్లకు చేరుకుంది. ఇథనాల్ వినియోగంవల్ల వాయుకాలుష్యం తగ్గుతుంది. అంతే కాదు విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది, రైతుల ఆదాయాలు కూడా పెరుగుతాయి.

**నిర్ణయం:** సమాచార మరియు కమ్యూనికేషన్ సాంకేతికతల రంగంలో ద్వైపాక్షిక సహకారం కోసం జపాన్ తో కుదిరిన ఎంఒసికి కాబినెట్ ఆమోదం.

**ప్రయోజనాలు:** కమ్యూనికేషన్ల రంగంలో ఇండియాకు, జపాన్ కు మధ్యన ద్వైపాక్షిక సహకారం పరస్పర అవగాహన మరింత బలోపేతమవుతుంది. ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్య స్థాయి కారణంగా భారతదేశానికి జపాన్ ప్రధానమైన భాగస్వామి కావడంవల్ల ఇరు దేశాల మధ్యన వ్యూహాత్మక కార్యాచరణ ఏర్పడుతుంది. 5జి నెట్ వర్క్, టెలికమ్ భద్రత, సబ్ మెరైన్ కేబుల్, కమ్యూనికేషన్ పరికరాలకు సంబంధించి ప్రమాణలతో కూడిన గుర్తింపు, తాజా వైర్ లెస్ సాంకేతికతలు ఐసిటీల వినియోగం, ఐసిటీల సామర్థ్య నిర్మాణం, ప్రజలకు రక్షణ, విపత్తు సహాయ చర్యలు, కృత్రిమ మేధస్సు/బ్లాక్ చెయిన్, స్పెక్ట్రమ్ చెయిన్, స్పెక్ట్రమ్ మేనేజ్ మెంట్, బహుళ వేదికల మీద సహకారం మొదలైన రంగాల్లో ఇరు దేశాల మధ్యన సహకారానికి ఈ ఎంఒసి దోహదం చేస్తుంది.

**నిర్ణయం:** ప్యాకింగు విషయంలో జనపనార సంచులే వాడాలనే నిబంధనల కొనసాగింపు. కేబినెట్ ఆమోదం.



**ప్రయోజనాలు:** ఆహార పదార్థాల ప్యాకింగు విషయంలో వంద శాతం, పంచదార ప్యాకింగు విషయంలో 20 శాతం వరకూ తప్పకుండా జనపనార సంచులే వాడాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా జూట్ పరిశ్రమ లబ్ధి పొందుతుంది. అంతేకాదు ఈ నిర్ణయం కారణంగా జూట్ బ్యాగులకు సంబంధించిన 10 శాతం ఇండెంట్స్ ను రివర్స్ ఆక్షన్ ద్వారా జిఇఎం పోర్టల్ లో వుంచవచ్చు. దీనివల్ల క్రమక్రమంగా సరైన ధరలు లభిస్తాయి. అంతే కాదు ఈ నిర్ణయంవల్ల జనపనార రైతులకు మరింత ఆదాయం లభిస్తుంది.

**నిర్ణయం:** 2020-21 ఏడాదికిగాను జమ్ము, కశ్మీర్ లో ఆపిల్‌పండ్ల సమీకరణకు సంబంధించిన మార్కెట్ జోక్య పథకం పొడిగింపు



**ప్రయోజనాలు:** గత సీజన్ లో అమలయిన నియమ నిబంధనల ప్రకారమే ఈ సీజన్ లోను అంటే 2020-21 సీజన్ లోను ఈ పథకం కింద ప్రభుత్వం 12 లక్షల మెట్రిక్ టన్నుల ఆపిల్ పండ్లను సేకరిస్తుంది. జమ్ము, కశ్మీర్ ఏజెన్సీ అయిన డైరెక్టరేట్ ఆఫ్ ప్లానింగ్, జమ్ము, కశ్మీర్ ఉద్యాన వన శాఖ ప్రాసెసింగ్ అండ్ మార్కెటింగ్ కార్పొరేషన్ తో కలిసి కేంద్ర ప్రభుత్వ సేకరణ సంస్థ నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ (నాఫెడ్) ఈ ఆపిల్ పండ్ల సేకరణ చేస్తుంది. రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తారు. రైతులకు చెల్లించే సొమ్మును వారి ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమం కోసం నాఫెడ్ సంస్థ రూ. 2,500 కోట్లు వినియోగించుకునేలా ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో వచ్చే నష్టాలను కేంద్రం, కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ము, కశ్మీర్ చెరిసగం పంచుకుంటాయి.

**నిర్ణయం:** రిజర్వాయర్లకు సంబంధించిన పునరావాసం, వాటి బలోపేతానికి సంబంధించి నిధులందించే డ్రిప్ ప్రాజెక్ట్ రెండు, మూడో దశలకు ఆమోదం.

**ప్రయోజనాలు:** 2021 ఏప్రిల్ నుంచి 2031 మార్చి వరకూ ఈ ప్రాజెక్ట్ అమలవుతుంది. దీనికయ్యే వ్యయం రూ. 10,211 కోట్లు. దేశవ్యాప్తంగా వున్న రిజర్వాయర్లలో ఎంపిక చేసిన 736 రిజర్వాయర్లకు సంబంధించి భద్రత, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఈ డబ్బును ఖర్చు చేస్తారు. దేశంలో 5,334 డ్యాములున్నాయి. 411 డ్యాములు నిర్మాణ దశలో వున్నాయి. అమెరికా, చైనాల తర్వాత భారతదేశంలోనే అధికంగా రిజర్వాయర్లు వున్నాయి. విద్యుత్ ఉత్పత్తిలోను, సాగుతాగునీటిని అందించడంలోను ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయి.

**నిర్ణయం:** ఆరోగ్యం, మందుల రంగంలో ఇండియా, కంబోడియా దేశాల మధ్యన కుదిరిన అవగాహన పత్రానికి (ఎంఒయు) ఆమోదం.

**ప్రయోజనాలు:** ఈ ఎంఒయు ద్వారా ఆరోగ్య రంగంలో ఉమ్మడి కార్యక్రమాలను చేపట్టడంలోను, సాంకేతికతను అభివృద్ధి పరచుకోవడంలోను ఇరు దేశాలకు అవసరమయ్యే సహకారానికి ప్రోత్సాహం లభిస్తుంది.

**నిర్ణయం:** ఇండియాకు చెందిన ఐసిఎఐ, పపువా న్యూగినియాకు చెందిన సిపిఎకు మధ్యన కుదిరిన ఎంఒయుకు ఆమోదం.

**ప్రయోజనాలు:** భారతదేశానికి చెందిన చార్టెడ్ అకౌంటెట్స్ ఇనిస్టిట్యూట్ , పపువా న్యూగినియా దేశానికి చెందిన సర్టిఫైడ్ ప్రాక్టిసింగ్ అకౌంటెంట్స్ సంస్థ ... రెండూ కలిసి పలు రంగాల్లో సహకరించుకుంటాయి. కార్పొరేట్ గవర్నెన్స్, సాంకేతిక పరిశోధన మరియు సలహా, నాణ్యతా భరోసా, ఫోరెన్సిక్ అకౌంటింగ్, వృత్తిపరమైన అభివృద్ధి కొనసాగింపుతోపాటు ఇంకా ఇతర పరస్పర ప్రయోజన రంగాల్లో ఇరుదేశాలు సహకరించుకుంటాయి. అకౌంటెన్సీకి సంబంధించి ఇరు దేశాల్లో ఆమోదం పొందిన సమాచారాన్ని రెండు దేశాలు పంచుకుంటాయి. ■

October 21 October 29

మంత్రిమండలి నిర్ణయాలు వినడానికి ఈ క్యు ఆర్ కోడ్ స్కాన్ చేయండి

# చిన్నారుల జీవితంలో నూతన ఉషోదయం

**కొబ్బరి ఆకులతో తయారు చేసిన స్ట్రాలు, అరుణాచల్ ప్రదేశ్ లో ఒక ఉపాధ్యాయురాలు మొదలుపెట్టిన వీధి గ్రంథాలయం విభిన్న ఆలోచనలకు పట్టం కట్టే ఉదాహరణలు.**

## ఇటా నగర్ లో వీధి గ్రంథాలయం



అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, నిర్‌జులి పట్టణానికి చెందిన గురంగ్ మీనా అనే 30 ఏళ్ళ యువతి తన సొంత ఊరిలో అద్భుతమైన వీధి గ్రంథాలయం ఒకటి స్థాపించారు. ఆమె ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తన ప్రాంతానికి చెందిన విద్యార్థులు బోర్డు పరీక్షల్లో సాధిస్తున్న ఫలితాలను చూసి ఆమె ఆందోళన చెందేవారు. దాని ఫలితమే ఈ వీధి గ్రంథాలయం పెట్టాలన్న ఆలోచనకు దారితీసింది. మిజోరాంలో ఎవరో నిర్వహిస్తున్న ఇలాంటి ఒక వీధిగ్రంథాలయం గురించి సోషల్ మీడియా ద్వారా ఆమెకు తెలిసింది. ఆ లైబ్రరీ పట్ల అక్కడి పిల్లలు చూపిస్తున్న ఆసక్తి, అది వారిని అకర్షించిన తీరు మీనాను బాగా ఆకట్టుకోవడంతో అలాంటిదే నిరజులి పట్టణంలో కూడా స్థాపించాలనుకున్నారు.

మీనా తల్లి నిరక్షరాస్యురాలు. తండ్రి మెట్రిక్ వరకు మాత్రమే చదువుకున్నారు. పుస్తక పఠనం మనిషి వ్యక్తిత్వాన్ని ఏవిధంగా తీర్చిదిద్దుతుందో ఆమెకు బాగా తెలుసు. అందుకే విద్యార్థులను స్మార్ట్ ఫోన్ ప్రపంచం నుంచి బయటికి తీసుకొచ్చి ముద్రణారూపంలో ఉన్న పుస్తక ప్రపంచానికి దగ్గర చేయాలనే ఉద్దేశంతో ఈ వీధి గ్రంథాలయాన్ని ఏర్పాటుచేశారు. దీనికోసం పుస్తకాలు, బుక్ షెల్ఫ్‌లు కొనడానికి సుమారు 20,000 రూపాయలు ఖర్చుచేసి వీధి గ్రంథాలయం ప్రారంభించారు. చిన్నపిల్లలు, కౌమార దశలో ఉన్నవారు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవడమే కాకుండా పుస్తకాలు చదవడం పట్ల ఆసక్తి, ఇష్టం పెంపొందించుకోవాలని ఆమె భావిస్తున్నారు. ఆమె ఏర్పాటుచేసిన వీధి లైబ్రరీ పిల్లలతోబాటు పెద్దలనూ ఆకర్షిస్తోంది. ఇదివరకు.. పుస్తకాలు కొనలేని పుస్తక ప్రేమికులు తప్పనిసరిగా ప్రభుత్వ గ్రంథాలయాలకు వెళ్ళవలసి వచ్చేది. ఈ వీధి గ్రంథాలయం పిల్లల్లో పఠన అలవాటును పెంపొందించడమే కాకుండా వారి తల్లిదండ్రులు చాలా కాలంగా చదువుపట్ల కోల్పోయిన ఆసక్తిని వారిలో తిరిగి పుంజుకునేలా చేస్తోంది. ముఖ్యంగా పుస్తకాలు కొని చదువుకునే స్థోమత లేనివారికి ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతోంది.

## అంతర్జాతీయ స్థాయిలో బ్రాండుగా మారిన కొబ్బరి ఆకు స్ట్రాలు



అవసరం అనేది ఆవిష్కరణకు మాతృమూర్తిలాంటిదంటారు. ఈ ఇంగ్లీష్ సామెతను బెంగుళూరుకి చెందిన సజి వరజెస్ అనే ప్రొఫెసర్ నిజం చేశారు. ఆయన కొబ్బరి ఆకులతో స్ట్రాలు తయారు చేసారు. అవి పూర్తిగా సేంద్రియమైనవి. పర్యావరణానికి అనుకూలమైనవి. ప్రకృతికి ఎలాంటి హాని చేయని ఎకో ఫ్రెండ్లీ స్ట్రాలు. శీతలపానియాలు, కొబ్బరినీళ్ళు తాగడానికి ప్రస్తుతం ఉపయోగించే ప్లాస్టిక్ స్ట్రాల బదులుగా ఈ యాంటీ ఫంగల్ (సూక్ష్మజీవుల వృద్ధికి అవకాశంలేని) కొబ్బరాకు స్ట్రాలు వినియోగించవచ్చు. ఈ బయోడీగ్రేడబుల్ స్ట్రాలను కనిపెంటిన వర్గెస్ ఇందుకుగాను ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ స్ట్రాలు కావాలంటూ అనేక దేశాల నుంచి ఆర్డర్లు కూడా వస్తున్నాయట. ఒకేసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా తన ప్రసంగాలలో పిలుపునిస్తున్న సంగతి తెలిసిందే. శ్రీ వెర్గెస్ చేసిన ఈ కొత్త ఆవిష్కరణ పర్యావరణ హిత ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాకుండా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోంది. ముఖ్యంగా తీరప్రాంతాల మహిళలకు ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. ■




**నరేంద్ర మోదీ:** సెక్ పాంపియో, ఎస్పర్ డిఒడి లను కలుసుకోవడం ఆనందంగా వుంది. భారతదేశం అమెరికా సంబంధాల్లోను మూడవ 2+2 చర్చల్లోను గణనీయమైన ప్రగతి సాధించడం ఆనందదాయకంగా వుంది. ఇరు దేశాలు పంచుకుంటున్న విలువలు, ఉమ్మడి వ్యూహాత్మక ప్రయోజనాలకు సంబంధించిన దృఢమైన పునాది మీద ఇరు దేశాల సమగ్రమైన ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం నిలిచింది.



**రాజ్ నాథ్ సింగ్:** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ దేశ రక్షణ రంగ దళాలు మన దేశానికి సంబంధించిన భద్రత, సార్వభౌమత్వానికి ఎదురవుతున్న అనేక సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటున్నాయి.
ఉగ్రవాద సమస్య కావచ్చు, చొరబాట్లు కావచ్చు లేదా బయట నుంచి జరిగే దాడులు కావచ్చు.. ఇలాంటి వాటిని మట్టుబెట్టడంలో మన సైన్యం ప్రశంసనీయమైన పాత్రను పోషిస్తూ వచ్చింది.



**అమిత్ షా:** కోవిడ్ -19 పై పోరాటంలో భాగంగా ముందు జాగ్రత్తలతో, క్రియాశీలకంగా, దశలవారీగా, మొత్తం ప్రభుత్వం, ప్రజలందరూ కలిసిన ప్రత్యేక విధానంతో ముందుకు నడవడం జరిగింది.
ఈ విధానం కారణంగా వైరస్ వేగంగా విస్తరించకుండా చూడగలిగాం. తద్వారా వేలాది అమూల్యమైన ప్రాణాలను కాపాడగలిగాం.



**నితిన్ గడ్కరీ:** గౌరవనీయులైన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర కేబినెట్ తెలిపిన ఆమోదం కారణంగా ప్రభుత్వరంగ ఒఎంసిలు ఇథనాల్ సేకరించే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. అంతేకాదు, ఈ నిర్ణయం కారణంగా చెరుకు, మొలాసిస్సు ఆధారిత ఇథనాల్ ధరలను కూడా పెంచడం జరిగింది.



**సదానంద గౌడ:** గత కొన్ని నెలలుగా భారతదేశ మందుల తయారీ పరిశ్రమ చక్కటి ప్రగతి సాధిస్తోంది. అంతర్జాతీయ మందుల తయారీ సరఫరా వ్యవస్థల్లో ఇప్పటికే భారతదేశం ప్రధానమైన పాత్ర నిర్వహిస్తోంది. మన దేశం చాలా తక్కువ సమయంలోనే పిపిఇ కిట్ల తయారీలో ప్రపంచంలోనే రెండో అతి పెద్ద తయారీదారీగా అవతరించింది.



**స్మృతీ ఇరానీ:** ప్యాకింగులో జూట్ మెటీరియల్ తప్పకుండా ఉపయోగించాలనే నిబంధనల్ని పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్యాకింగ్ కు సంబంధించి ఆహార ధాన్యాలను వంద శాతం, చక్కెర విషయంలో 20 శాతం వరకూ వర్గీకరించిన జూట్ బ్యాగులను ఉపయోగించి ప్యాక్ చేసేలా తప్పనిసరి చేయడంవల్ల 3.7 లక్షల మంది కార్మికులు, 40 లక్షల మంది రైతులు.. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ కు చెందినవారు లబ్ధి పొందుతారు.



RNI No. :
DELTEL/2020/78829
November: 16-30, 2020

# న్యూ ఇండియా సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 13-17 advance Fortnightly, (Publishing Date November 5, 2020, Pages-40)



“ ప్రతి దేశ పౌరుని హక్కులను, గౌరవ మర్యాదలను మన రాజ్యాంగం కాపాడుతోంది. ఇది రాజ్యాంగ నిర్మాతల దార్శనికతకు నిదర్శనం. జాతి నిర్మాణం కోసం ఉపయోగపడుతున్న రాజ్యాంగ ఆదర్శాలు, విలువల్ని కాపాడుకోవాల్సిన కర్తవ్యాన్ని మరింత దృఢతరం చేయడానికి రాజ్యాంగ దినోత్సవం ఉపయోగపడాలని నేను ప్రార్థిస్తున్నాను. ఇది రాజ్యాంగ నిర్మాతలు కన్న కల ”

**- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

Telugu Issue 10

**Editor: Kuldeep Singh Dhatwalia** , PDG, PIB, New Delhi

**Published & Printed by: Satyendra Prakash**, DG, BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003**

**Printed at** Infinity Advertising services Pvt Ltd. FBD-One Corporate Park, 10th floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003